సామాజిక, రాజకీయ పక్ష పత్రిక

10 జూన్
2026

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల




## మోదీ పాలన.. నవ భారత నిర్మాణ గాథ




ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నేతలు










# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సంపుటి : 36 సంచిక : 14 10 జూన్ 2026

Editor & Publisher : **Manthri Srinivasulu**
on behalf of Bharatiya Janata Party
Published at: Dr. Shyam Prasad Mukarjee Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.



Email:
janasandeshmag@gmail.com
janasandesh@yahoo.co.in
Web Site: www.bjpjanasandesh.org


# విషయ సూచిక


| | |
|---|---|
| ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు | ... 05 |
| బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇదే | ... 06 |
| ఇది మోదీ భారత్ | ... 12 |
| మోదీ సహకారంతో తెలంగాణ అభివృద్ధి | ... 14 |
| 140 కోట్ల మంది సమష్టి సంకల్పం, స్వప్నం | ... 16 |
| రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు | ... 21 |
| దారితప్పిన తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు | ... 23 |
| 'హిట్లర్' వ్యాఖ్యలతో కాంగ్రెస్ 'ఎమర్జెన్సీ మనస్తత్వం' వెల్లడించిన రేవంత్ రెడ్డి | ... 25 |
| కఠోర శ్రమతోనే వికసిత్ భారత్ సాధ్యం | ... 27 |
| నితిన్ నబీన్‌తో నేపాల్ అధికార పార్టీ బృందం భేటీ | ... 29 |
| మరెన్నో రికార్డులు సాధించనున్న మోదీ | ... 31 |
| మార్పు తీసుకురావాలన్న సంకల్పం గొప్ప బలం | ... 33 |





18 **అమరవీరులు కలలు కన్న తెలంగాణను పునర్నిర్మించుకుందాం**

రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడి, తెలంగాణ అమరవీరులు కలలు కన్న తెలంగాణను పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని బిజెపి జాతీయ...





07 **మోదీ పాలన.. నవ భారత నిర్మాణ గాథ**

భారత రాజకీయ చరిత్రలో కొన్ని దశాబ్దాలు కేవలం కాలగమనంగా కాకుండా దేశ దిశను మార్చిన మేలిమలుపులుగా గుర్తుండిపోతాయి. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభమైన ప్రయాణం అలాంటి మేలిమలుపు అనడంలో అతిశయోక్తి లేదు. కేంద్రంలో మోదీ నాయకత్వానికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న వేళ...

# సంపాదకీయం

## ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే అన్నట్టు రేవంత్ తీరు

ఎన్ని కలప్పడు అడ్డగోలు హామీలివ్వడం, గద్దెనెక్కాక హామీలను బొంద పెట్టడం, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బిజెపి లాంటి ప్రతిపక్ష పార్టీలపై పచ్చి అబద్ధాలతో నిందలు వేయడం మొదటి నుంచీ కాంగ్రెస్ నైజం. గత రెండున్నర సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి వ్యవహారశైలి చూస్తే ఈ విషయంలో ఆయన కాంగ్రెస్ పార్టీకే పాఠాలు చెప్పే స్థాయిలో ఎదిగారని అర్థమవుతోంది. తన గారడీ మాటలు, ఎత్తులు జిత్తులతో ఎల్లకాలం తెలంగాణ ప్రజలు తన బుట్టలో పడిపోతారనేది రేవంత్ రెడ్డి గుడ్డి నమ్మకం. కేసీఆర్ పై ప్రజల్లో నెలకొన్న తీవ్ర ఆగ్రహం, బిజెపి-బీఆర్ఎస్ ఒక్కటే అన్న అబద్ధపు ప్రచారం వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గెలిచాడే తప్ప, కాంగ్రెస్ గొప్పతనం కాదు, రేవంత్ చరిత్ర ఎంతమాత్రమూ కాదు.

మొదటి నుంచీ రేవంత్ రెడ్డి నైజం 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్నట్టు ఉంటుంది. ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితురాలైన కవితకు కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ సింఘ్వీతో బెయిల్ ఇప్పించి, ఇందుకు ప్రతిగా ఆయనను తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపించిన రేవంత్ రెడ్డి, బిజెపి-బీఆర్ఎస్ ఒక్కటి కావడంతోనే బెయిల్ వచ్చిందని చెప్పడం ఆయన ఈ నైజానికి మరో నిదర్శనం. అప్పుడు సుప్రీం కోర్టు చివాట్లు పెడితే కోర్టుకు క్షమాపణలు చెప్పాడు కానీ, తన అబద్ధాల మాటల గారడీని మాత్రం మానుకోలేదు. రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న మరో నైజం "అప్పట్లో బుట్టో.. ఇప్పుడు ముషారఫ్" అన్న మాటతీరు. నెహ్రూ నుంచి మొదలుకొని రాహుల్ గాంధీ వరకు ఇందిరా, రాజీవ్, సోనియా గాంధీలను రేవంత్ రెడ్డి తిట్టని తిట్టు లేదు. వైఎస్సార్ బతికున్నంత కాలం ఆయనను ఏనాడూ మెచ్చుకోలేదు. పీవీ నర్సింహా రావు విషయంలోనూ అదే తీరు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిన కొత్తలో ఎన్టీఆర్ కు తనే రాముడు, కృష్ణుడు అన్న అహంభావం ఉండేదని అవమానకరంగా విమర్శించారు. ఇప్పుడు తన రాజకీయ అవసరాల కోసం తిట్టినోళ్లకే భజన చేస్తున్నారు. తెలంగాణ బలిదేవతగా అభివర్ణించిన సోనియాగాంధీని భారతమాత అని కీర్తిస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెనువెంటనే భార్యతో సహా ఆమెకు బహిరంగంగా పాదాభివందనం చేయడం ఆయనలోని ద్వంద్వ వైఖరికి ఓ ఉదాహరణ.

గత రెండున్నర నెలలుగా ధాన్యం కొనుగోళ్లలో రైతులను అష్టకష్టాలు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరు ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కలచివేసి, 'వడ్లు కొనండయ్యా, మక్కలు కొనండయ్యా' అని కాంగ్రెస్ నాయకులకు చెప్పేలా చేసింది. కళ్లాల్లో రైతులు గుండె ఆగి చనిపోయారు. ధాన్యం కొనుగోళ్లలో రైతుల కష్టాలకు కారణం కాంగ్రెస్, రేవంత్ ప్రభుత్వ వైఫల్యామా.. లేక కుట్రనా అనేది తెలంగాణ ప్రజలకు అర్థం కాని విషయం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ధాన్యం కొనుగోలు సమస్య ఒక్క తెలంగాణలోనే ఎందుకు వస్తుందని కిషన్ రెడ్డి రాష్ట్ర సర్కార్ ను నిలదీశారు. దేశంలో మొత్తం ధాన్యం కొనుగోలులో 60 శాతం తెలంగాణ నుంచే ఉన్నా, కాంగ్రెస్ నాయకులు, రేవంత్ చేస్తున్న దగాకోరు ఆరోపణలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రతి గింజా కొంటామన్నా రే తప్ప.. కేంద్రం కొంటేనే మేం కొంటామనలేదు. కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా కొంటామని ఒప్పందం చేసుకుంటే, రైతుల దగ్గర సరైన ధరకు కొననీయకుండా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రైస్ మిల్లర్లను బెదిరించి, కళ్లాల్లోనే ధాన్యం ఎండకు ఎండి, వానకు నాని తీవ్రంగా దెబ్బతినేలా చేశారు. 'రైతు గోస - బిజెపి భరోసా' యాత్రకు వచ్చిన విశేష స్పందనకు జడిసి కాంగ్రెస్ మంత్రులు కళ్లాలకు బయలు దేరారు తప్పితే రైతులపై ప్రేమతో కాదు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టి ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును ఉమ్మడి రాష్ట్రంలో 2008లో నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. అటు పిమ్మట 6 సంవత్సరాలు రాష్ట్రంలో, కేంద్రంలో, సంబంధిత పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలోను కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా, తుమ్మిడిహట్టి దగ్గర ప్రధాన బ్యారేజ్ ఎత్తు విషయంలో ఒప్పందం చేసుకోలేని దౌర్భాగ్య ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది తెలిసినప్పటికీ బిజెపిని, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని రేవంత్ రెడ్డి ఓ వీధి రౌడీలా బెదిరిస్తున్నారు.

రేవంత్ రెడ్డి అవకాశవాద ఆరోపణలు, అహంకార బెదిరింపులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా తిప్పికొట్టారు. "నన్ను ఆపే వ్యక్తి తెలంగాణలో పుట్టలేదు, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు 12 సంవత్సరాల్లో 13 లక్షల కోట్లు ఇచ్చింది, దీనిపై ఎక్కడైనా చర్చకు సిద్ధం, దమ్ముంటే చర్చకు రా" అని సవాల్ విసిరారు. అది తప్పితే కేంద్రమంత్రి పదవికి రాజీనామా కూడా చేస్తానని చెప్పారు.

హైడ్రాను హిట్లర్ నుంచి స్ఫూర్తిగా తీసుకున్నానని రేవంత్ రెడ్డి చెప్పడం ఆయనలోని హిట్లర్ నియంతృత్వానికి నిదర్శనం. హైడ్రా గ్రీకు పురాణాల్లో తొమ్మిది తలల రాక్షసి, ఒక తల నరికితే రెండు తలలు పుట్టే లక్షణం దానికుంది. అలాంటి రాక్షసి పేరుతో ఒక సంస్థను పెట్టి పేద, మధ్య తరగతి హిందువుల ఇళ్లను, గుడిసెలను నిర్దాక్షిణ్యంగా కూల్చారు. చెరువు మధ్యలో మట్టితో నింపి కట్టిన ఓవైసీ ఫాతిమా కాలేజీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యాసంస్థలు, గండిపేట ప్రాంతంలో పొంగులేటి, పట్నం మహేందర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకుల భవనాలను హైడ్రా కన్నెత్తి చూసే సాహసం కూడా చేయడం లేదు. రేవంత్ రెడ్డి హైడ్రా హిందువుల ఇళ్లను కూల్చడానికి, ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆస్తులను రక్షించడానికేనా? గోహత్యా నిషేధం చట్టం అమలులో ఉన్నప్పటికీ ఎంఐఎం ఎమ్మెల్యే ఆవుల లోడుతో వెళ్తున్న లారీని ఎత్తుకెళ్తుంటే, అడ్డుకునే ప్రయత్నం ఏమాత్రం చేయకుండా, బాజాప్తా పంపించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ ద్వేషం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. గత రెండున్నర సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు, ముఖ్యంగా రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఆర్టీసీ కార్మికులు అష్టకష్టాలు పడుతుండడాన్ని, తెలంగాణ సమాజం గ్రహిస్తోంది. వీధి రౌడీ మాటలు మాట్లాడి తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించగలనని అనుకుంటే రేవంత్ రెడ్డి కన్నా మూర్ఖుడు మరొకరు ఉండరు. రేవంత్ రెడ్డి రౌడీ మాటల వెనుక కాంగ్రెస్-బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు ఉన్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.



సంపద విషయంలో తృప్తి పడడం ఉత్తమం, జ్ఞానం సరిపోతుందనుకోవడం అజ్ఞానం : డా. సర్వేపల్లి రాధాకృష్ణన్



# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

మే 31న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో 'భారత్ భారతి' ఆధ్వర్యంలో జరిగిన "ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్" కార్యక్రమంలో భాగంగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలో సర్దార్ పటేల్ పోషించిన చారిత్రాత్మక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ, సర్దార్ పటేల్ కేవలం ఒక చారిత్రక వ్యక్తి మాత్రమే కాదని, ఆయన ఒక 'కాలాతీత శక్తి' అని అభివర్ణించారు. "బ్రిటిష్ పాలకులు భారత్‌ను 562 చిన్న చిన్న రాజ్యాలుగా విభజించి, దేశాన్ని బలహీనపరిచి వెళ్లాలని చూశారు. ఆ సమయంలో సర్దార్ పటేల్ తన అద్భుతమైన దౌత్యం, రాజనీతిజ్ఞత, ధైర్యంతో ఆ సంస్థానాలన్నింటినీ ఒకే తాటిపైకి తెచ్చి, నేటి అఖండ భారతావనిని నిర్మించారు. ఒకవేళ సర్దార్ పటేల్ లేకపోతే, నేడు మనం చూస్తున్న భౌగోళిక భారతం ఉండేది కాదు," అని ఆయన స్పష్టం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, "మహాత్మా గాంధీ, వీర్ సావర్కర్ వంటి మహనీయుల బలిదానాల పునాదులపై మనకు స్వాతంత్ర్యం లభించింది. ఇప్పుడు వారి ఆశయాలకు అనుగుణంగా, అభివృద్ధి చెందిన భారతావనిని నిర్మించడమే మన ముందున్న ప్రధాన లక్ష్యం. 140 కోట్ల మంది భారతీయులు ఈ సంకల్పాన్ని స్వీకరించి, దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని గజేంద్ర సింగ్ షెకావత్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాంచందర్ రావు మాట్లాడుతూ, "హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంలో సర్దార్ పటేల్ దృఢ సంకల్పం, దూరదృష్టి కీలక పాత్ర పోషించాయి. నాటి నిజాం పాలనలో హైదరాబాద్‌ను భారత్ నుండి వేరు చేయడానికి లేదా పాకిస్థాన్‌లో విలీనం చేయడానికి జరిగిన ప్రయత్నాలను తనదైన వ్యూహంతో సర్దార్ పటేల్ తిప్పికొట్టారు. నేడు మనం అనుభవిస్తున్న సమైక్య భారతం ఆయన వేసిన పునాది ఫలితమే." అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. దేశ ఐక్యతను, సమగ్రతను, సామాజిక సామరస్యాన్ని కాపాడుకుంటూ, అభివృద్ధి చెందిన భారతావని నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. మహనీయుల ఆశయ సాధన దిశగా పయనించడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# బీజేవైఎం రాష్ట్ర కమిటీ ఇదే

**అధ్యక్షుడు**

కుండే గణేశ్

**ఉపాధ్యక్షులు**

ఎన్. ప్రవీణ్ రెడ్డి
సందీప్ గౌడ్
నితిన్ నందకర్
అనితా రెడ్డి
శరత్ చంద్ర
సిరిసాల సాయినాథ్

**ప్రధాన కార్యదర్శులు**

హరీశ్వర్ రెడ్డి
మల్క యశస్వి

**కార్యదర్శులు**

శివ చంద్రగిరి
వరప్రసాద్ రెడ్డి
అర్వింద్ రెడ్డి
హరిప్రసాద్
లింగంపల్లి ప్రదీప్ రావు
చింతకాయల ఝాన్సీ

**కోశాధికారి :** నరేన్ దేశ్ పాండే
**సహకోశాధికారి :** ఆమ్దాల విజయ్
**మీడియా కన్వీనర్ :** సురేష్ యాదవ్
**మీడియా కోకన్వీనర్ :** కొండా సాయి ప్రసాద్
**సోషల్ మీడియా కన్వీనర్ :** నాగదీప్ గౌడ్
**సోషల్ మీడియా కోకన్వీనర్ :** కార్తిక్ ప్రజాపతి
**సోషల్ మీడియా కోకన్వీనర్ :** విపిన్ రమావత్
**ఐటీ కన్వీనర్ :** కోమలి నాయక్
**ఐటీ కోకన్వీనర్ :** శ్రవణ్
**కార్యాలయ కార్యదర్శి :** చక్రి
**కార్యాలయ సంయుక్త కార్యదర్శి :** శశికిరణ్ నందన్
**పర్యటనలు & పర్యవేక్షణ కన్వీనర్ :** రామకృష్ణ రెడ్డి
**పర్యటనలు & పర్యవేక్షణ కోకన్వీనర్ :** మనోహర్ గౌడ్
**పాలసీ రీసెర్చ్ కన్వీనర్ :** అంబర్ అగర్వాల్
**పాలసీ రీసెర్చ్ కోకన్వీనర్ :** విక్రం సింగ్
**మన్ కీ బాత్ కన్వీనర్ :** ఎలకంటి సుచిత్
**మన్ కీ బాత్ కోకన్వీనర్ :** యార్లగడ్డ రాఘవ్ రావు
**అధికార ప్రతినిధి :** సంతోష్ యాదవ్
**అధికార ప్రతినిధి :** వన్నవాడ రవీందర్ రెడ్డి

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

నీలం దినేష్
రాజా మల్లేష్
పి. నరేందర్ రెడ్డి
వైభవ్ రెడ్డి
భార్గవ్ తేజ
భరత్ యాదవ్
అశ్విన్
నవీన్ రెడ్డి
రావుల సాయి కృష్ణా రెడ్డి
సాయి గౌడ్
సిరివెన్నల గౌడ్
రాఘవేంద్ర ముదిరాజ్
రావెల సందీప్ నాయుడు
రుత్విక్ రెడ్డి
శ్రవణ్
కుత్తూరు మహేందర్



బాబాసాహెబ్ బీ.ఆర్. అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 91వ వర్ధంతి పురస్కరించుకుని మే 27న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఇతర నేతలు




భారత రాజకీయ చరిత్రలో కొన్ని దశాబ్దాలు కేవలం కాలగమనంగా కాకుండా దేశ దిశను మార్చిన మేలిమలుపులుగా గుర్తుండిపోతాయి. 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభమైన ప్రయాణం అలాంటి మేలిమలుపు అనడంలో అతిశయోక్తి లేదు. కేంద్రంలో మోదీ నాయకత్వానికి 12 సంవత్సరాలు పూర్తవుతున్న వేళ, "విశ్వాసం, అభివృద్ధి, సంక్షేమం" అనే మూడు ప్రధాన స్తంభాలపై నిర్మితమైన ఈ కాలం నవ భారత నిర్మాణ యుగం అని చెప్పవచ్చు. ఈ 12 ఏళ్ల ప్రయాణంలో భారతదేశం ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, అంతర్జాతీయ రంగాల్లో గణనీయమైన మార్పులను చూసింది. ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, అభివృద్ధిని వేగవంతం చేస్తూ, పేదల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా సాగిన మోదీ పాలన 'వికసిత్ భారత్'కు గట్టి పునాది వేసింది.

### విశ్వాసానికి పునాది వేసిన నాయకత్వం

ప్రజాస్వామ్యంలో ఎన్నికల విజయం కంటే ప్రజల విశ్వాసం గొప్పది. 2014లో తొలిసారి మోదీ సారథ్యంలో ఎన్డీఏ గెలుపు అప్పటి యూపీఏ పాలనపై వ్యతిరేకత అని సరిపెట్టుకోవచ్చు. కానీ, 2019లో అంతకుమించిన భారీ మెజారిటీతో విజయం సాధించడం అంటే మోదీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొందనడానికి నిదర్శనం. ప్రజాస్వామ్యంలో వరుసగా పదేళ్లు అధికారంలో ఉన్న ప్రభుత్వంపై సహజంగా ఉండే ప్రభుత్వ వ్యతిరేకత స్థానంలో ప్రభుత్వ సానుకూలత ఏర్పడి, 2024లో వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం మోదీ నాయకత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసాన్ని స్థిరపరుస్తోంది.

మోదీ పట్ల ప్రజల్లో విశ్వాసం ఉంది కాబట్టే ప్రధాని పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ పిలుపులు ప్రజా ఉద్యమాలుగా మారాయి. కరోనా వేళ వైద్యులు, నర్సులు, పారిశుధ్య కార్మికులు, పోలీసు సిబ్బంది సేవలను గుర్తింపుగా ప్రజలు గంటలు మోగించారు, దీపం వెలిగించారు. 'హర్ ఘర్ తిరంగా'లో భాగంగా గ్రామాల వీధుల నుండి నగరాల ఎత్తైన భవనాల వరకు, పాఠశాలల నుంచి మార్కెట్ల వరకు, ప్రతి పౌరుడి చేతిలో త్రివర్ణ పతాకం కనిపించింది. స్వచ్ఛ భారత్ అభియాన్ (క్లీన్ ఇండియా మిషన్) ప్రజా ఉద్యమంగా మారింది. 'ఫిట్ ఇండియా ఉద్యమం'లో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల్లో ఫిట్ నెస్ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. 'ఏక్ పేడ్ మా కే నామ్',

'వోకల్ ఫర్ లోకల్', 'ఆత్మనిర్భర్ భారత్' ఏ పిలుపుపైనా సరే ప్రజలు స్వచ్ఛందంగా స్పందించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై, ఆయన నేతృత్వంలోని ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసం ప్రచారంతో సృష్టించింది కాదు, సాహసోపేత నిర్ణయాలతో సంక్లిష్ట పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొన్న తీరు వల్ల ఈ విశ్వాసం ఏర్పడింది. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ మహమ్మారి 140 కోట్లకు పైగా జనాభా ఉన్న భారతదేశంలో విశృంఖలంగా రెచ్చిపోకుండా చేయకుండా, దానిని అదుపు చేసేందుకు చేపట్టిన చర్యలు, జాతీయ భద్రత విషయంలో రాజీలేని ధోరణితో ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేయడమే కాదు, భారత సత్తా చాటేలా తీసుకున్న నిర్ణయాలు, 'మన్ కీ బాత్', 'పరీక్షా పే చర్చా' వంటి కార్యక్రమాలతో ప్రత్యక్ష ప్రజా సంభాషణలు ఈ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేశాయి. దేశ యువతకు అభివృద్ధిపై ఆశ, మహిళలకు సాధికారతపై నమ్మకం, రైతులకు ప్రభుత్వ మద్దతుపై భరోసా కల్పించడంలో మోదీ పాలన కీలక పాత్ర పోషించింది. గత 12 సంవత్సరాలుగా దేశ ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలు కేవలం పాలనపరమైనవి మాత్రమే కాదు.. అవి సేవకు సాధనాలుగా మారాయి. అందుకే ప్రజలు మోదీ ప్రభుత్వ నిర్ణయాలకు అండగా నిలుస్తున్నారు, తమ సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విశ్వాసం ఫలితం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కొనసాగడమే కాదు, దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

అభివృద్ధి: భారత ముఖచిత్రాన్ని మార్చిన మౌలిక వసతులు

మోదీ ప్రభుత్వ 12 ఏళ్లలో మౌలిక వసతుల రంగంలో అత్యంత స్పష్టంగా మార్పు కనిపిస్తుంది. జాతీయ రహదారుల విస్తరణ, రైల్వేల ఆధునీకరణ, విమానాశ్రయాల నిర్మాణం, మెట్రో నెట్వర్క్ విస్తరణ దేశ అభివృద్ధి కథనంలో ప్రధాన భాగాలుగా నిలిచాయి. 2014లో 91 వేల కిలోమీటర్లుగా ఉన్న జాతీయ రహదారుల నెట్వర్క్ నేడు 1.46 లక్షల కిలోమీటర్లకు చేరుకుంది. రోజుకు 11 కిలోమీటర్ల రహదారి నిర్మాణం నుంచి 34 కిలోమీటర్లకు పైగా నిర్మాణం జరిగే స్థాయికి దేశం ఎదిగింది. చీనాబ్ వంతెన, అటల్ టన్నెల్, పంబన్ బ్రిడ్జ్ వంటి ప్రాజెక్టులు కేవలం నిర్మాణాలు మాత్రమే

## మోదీ ప్రభుత్వంలో భారత్ విజయాలు

- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సర్జికల్ స్ట్రైక్, వైమానిక దాడి, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాత్మక చర్యలు.
- నక్సలిజం నుండి దేశం విముక్తి.
- 2014 నుండి సుమారు 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి.
- రూ.345 లక్షల కోట్లు దాటిన భారతదేశ జీడీపీ.
- సుమారు రూ.67 లక్షల కోట్లకు విదేశీ మారక నిల్వలు.
- ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దేశం 71% వృద్ధి, 12,000 లక్షల మెట్రిక్ టన్నులు దాటిన ఆహార ధాన్యాల ఉత్పత్తి.
- ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి దేశంగా భారత్. 247 మిలియన్ టన్నులకు చేరిన పాల ఉత్పత్తులు.
- ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన 'పర్ డ్రాప్ మోర్ క్రాప్' కింద, 2015-16 నుండి 109 లక్షల హెక్టార్లకు పైగా వ్యవసాయ భూమిని సూక్ష్మ నీటిపారుదల పరిధిలోకి వచ్చింది.
- దేశంలో జాతీయ రహదారుల నెట్వర్క్ 91,287 కి.మీ నుంచి 1.46 లక్షల కిలోమీటర్లకు విస్తరించింది.
- 12 సంవత్సరాలలో 4 లక్షల కిలోమీటర్లు గ్రామీణ రహదారుల నిర్మాణం
- ప్రతిరోజూ 34 కిలోమీటర్లకు పైగా కొత్త రహదారుల నిర్మాణం.
- నేడు దేశవ్యాప్తంగా 99.6% కంటే ఎక్కువ బ్రాడ్-గేజ్ రైల్వే విద్యుదీకరణ.
- 164 కు పైగా వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు.
- మెట్రో సేవలు 5 నుంచి 26 నగరాలకు, మెట్రో నెట్వర్క్ 248 కిలోమీటర్ల నుంచి 1,095 కి.మీ.లకు విస్తరణ.
- 74 నుంచి 164కు పెరిగిన విమానాశ్రయాలు.
- విదేశాల్లో ఉన్న 668 అరుదైన కళాఖండాలు

భారతదేశానికి తిరిగి వచ్చాయి.

- జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించడానికి 177 దేశాలు మద్దతు ఇచ్చాయి.
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారతదేశం ర్యాంకింగ్ 142వ స్థానం నుండి 63వ స్థానానికి వృద్ధి.
- భారత్ నెట్ ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా 2.14 లక్షలకు పైగా గ్రామ పంచాయతీలు ఆప్టికల్ ఫైబర్ నెట్వర్క్ తో అనుసంధానం.
- భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 2014-15లో రూ.1.9 లక్షల కోట్ల నుంచి 2024-25 లో రూ.11.3 లక్షల కోట్లకు పెరిగింది.
- ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారు భారత్, 2014లో కేవలం రెండు యూనిట్లతో పోలిస్తే నేడు దేశంలో 300కు పైగా తయారీ యూనిట్లు.
- భారతదేశ రక్షణ పరికరాలలో కనీసం 65% ఇప్పుడు దేశీయంగా తయారవుతున్నాయి. దేశీయ రక్షణ ఉత్పత్తి 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.46,429 కోట్ల నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1.54 లక్షల కోట్లకు రికార్డు స్థాయిలో పెరిగాయి.
- 2014 ముందు భారతదేశం కేవలం రూ.686 కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తే నేటి రక్షణ రంగ ఎగమతులు రూ.38,400 కోట్లు దాటాయి. ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా దేశాలు భారతదేశ స్వదేశీ ఆయుధాలను కొనుగోలు చేస్తున్నాయి.
- 2014లో దేశంలో కేవలం 500 స్టార్టప్ లు, కేవలం 4 యునికార్న్ లు మాత్రమే ఉండగా, నేడు 2.06 లక్షల స్టార్టప్ లు, 120 యునికార్న్ లకు పెరిగాయి.
- షెడ్యూల్ కంటే ఐదు సంవత్సరాల ముందుగానే శిలాజేతర ఇంధన వనరుల నుండి 50% విద్యుత్తును ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని సాధించిన భారత్.
- దేశంలో శిలాజేతర ఇంధన వనరుల స్థాపిత సామర్థ్యం మొత్తం 283.46 గిగావాట్లు. పునరుత్పాదక ఇంధన స్థాపిత సామర్థ్యంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మూడవ స్థానం.
- నగదు బదిలీ (DBT), ఆధార్ ప్రామాణీకరణ లక్షలాది మంది అక్రమ లబ్ధిదారుల తొలగింపు, ఫలితంగా రూ.4.31 లక్షల కోట్లు ఆదా.

కాదు, సాంకేతిక సామర్థ్యానికి చిహ్నాలుగా నిలిచాయి. వందే భారత్ రైళ్లు, అమృత్ భారత్ స్టేషన్లు, రైల్వే విద్యుదీకరణ భారత రవాణా వ్యవస్థను కొత్త దశకు తీసుకెళ్లాయి. మెట్రో రైలు వ్యవస్థ 5 నగరాల నుంచి 26 నగరాలకు విస్తరించింది. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 164కు పెరిగింది. సంపన్నులకే సాధ్యం అనుకున్న విమాన ప్రయాణం 'ఉడాన్' పథకం ద్వారా సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చింది.

## డిజిటల్ ఇండియా: సాంకేతికతతో సాధికారత

మోదీ పాలనలో అత్యంత ప్రభావవంతమైన పరివర్తనల్లో డిజిటల్ విప్లవం ఒకటి. జన్ ధన్-ఆధార్-మొబైల్ (JAM) త్రయం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా ప్రజల ఖాతాల్లోకి చేరే వ్యవస్థ ఏర్పడింది. దీని ద్వారా రూ.51 లక్షల కోట్లకు పైగా నిధులు నగదు బదిలీ ద్వారా నేరుగా లబ్ధిదారులకే చేరాయి. అంతేకాదు, ఈ వ్యవస్థ కోట్లాది నకిలీ లబ్ధిదారులను కూడా తొలగించింది. తద్వారా ప్రభుత్వ ఖర్చులో పారదర్శకత పెరిగింది. ఇక యూపీఐ విప్లవం భారతదేశాన్ని ప్రపంచ డిజిటల్ చెల్లింపుల రాజధానిగా నిలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా డిజిటల్ సేవలు విస్తరించాయి. సామాన్యుడి జీవితంలో సాంకేతికత భాగమైంది.

## రైతు సంక్షేమం నుంచి పేదల సాధికారత వరకు

మోదీ ప్రభుత్వ సంక్షేమ విధానాలకు పేదలు, రైతులు, మహిళలు, యువతే కేంద్రబిందువు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా కోట్లాది మంది రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందుతోంది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కోవిడ్ సమయంలో 81 కోట్ల మందికి పైగా ఉచిత రేషన్ అందించారు. ఈ పథకాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. జన్ ధన్ ఖాతాలు, ముద్ర రుణాలు, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాల జీవన

ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచాయి. ప్రత్యేకించి మహిళల సాధికారతపై దృష్టి సారిస్తూ ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, సుకన్య సమృద్ధి పథకం, లఖ్‌పతి దీదీ కార్యక్రమాలు అమలు చేశారు. దేశం ముందుకు సాగుతోందని నేటి భారత యువత విశ్వాసంగా ఉంది. దేశ నిర్మాణంలో తమ భాగస్వామ్యం ముఖ్యమైనదని మహిళలు నమ్ముతున్నారు. ఢిల్లీలో తమ గొంతు వినిపిస్తుందనే భరోసా రైతులకు లభించింది.

### సాంస్కృతిక పునరుజ్జీవనం: 'వికాస్ భీ, విరాసత్ భీ'

అభివృద్ధితో పాటు వారసత్వ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వంగా మోదీ పాలన ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, మహాకాళ్ లోక్, కేదార్‌నాథ్ పునర్నిర్మాణం వంటి కార్యక్రమాలు భారత సాంస్కృతిక చైతన్యానికి కొత్త ఊపునిచ్చాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని గుర్తుచేస్తూ పంచతీర్థాల అభివృద్ధి చేయడం, బిర్సా ముండా జయంతిని జనజాతీయ గౌరవ్ దివస్‌గా ప్రకటించడం, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ నిర్మాణం వంటి చర్యలు చారిత్రక వ్యక్తులకు కొత్త గుర్తింపు తెచ్చాయి. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు సంబంధించిన ఐదు ప్రదేశాలను 'పంచతీర్థ'గా అభివృద్ధి చేయడం కేవలం స్మారక చిహ్నాలను నిర్మించడం మాత్రమే కాదు, ఇది సామాజిక న్యాయం, సమ్మిళితత్వం, రాజ్యాంగ విలువలను జాతీయ చైతన్యంలో పొందుపరిచే ప్రయత్నం. మవు నుండి లండన్, నాగ్ పూర్, ఢిల్లీ, ముంబై వరకు, బాబాసాహెబ్ జీవితంతో ముడిపడిన ప్రదేశాలు నేడు స్ఫూర్తిదాయక కేంద్రాలుగా మారాయి.

గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతిని 'జనజాతీయ గౌరవ్ దివస్' (గిరిజన గౌరవ దినోత్సవం) గా ప్రకటించడం ద్వారా, భారతదేశ చరిత్ర కేవలం రాజభవనాలకే పరిమితం కాదని, అడవులు, గిరిజనులు, పోరాటాల చరిత్ర కూడా అనే సందేశాన్ని మోదీ ప్రభుత్వం అందించింది. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన వీర వీరులకు జాతీయ గుర్తింపు ఇవ్వడం ద్వారా మోదీ ప్రభుత్వం వారిని సత్కరించింది. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు అంకితం చేసిన అద్భుతమైన 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ' ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహం మాత్రమే కాదు, నవ భారతదేశం ఉన్నతమైన ఆలోచనకు చిహ్నం. గొప్ప పోరాటం, దృఢ సంకల్పం ద్వారా భారతదేశ ఐక్యత ఎలా ఏర్పడిందో భవిష్యత్ తరాలకు ఇది తెలియజేస్తుంది. మన వీర సైనికుల గౌరవార్థం నిర్మించిన జాతీయ యుద్ధ స్మారక చిహ్నం కూడా ఈ జాతీయ చైతన్యానికి చిహ్నం. ఇది కేవలం రాతి నిర్మాణం మాత్రమే కాదు, దేశ రక్షణ కోసం సర్వస్వం అర్పించిన వారి అమర త్యాగాలకు సజీవ నిదర్శనం. రాజ్‌పథ్‌ను కర్తవ్య పథ్‌గా మార్చడం, ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహం ఏర్పాటు, కొత్త పార్లమెంట్ భవనం నిర్మాణం వలసవాద చిహ్నాల నుంచి భారతీయత వైపు సాగిన ప్రయాణానికి ప్రతీకలుగా నిలిచాయి.

### ప్రపంచ వేదికపై భారత ప్రభావం

గత 12 సంవత్సరాల్లో భారత విదేశాంగ విధానం కొత్త దిశను సంతరించుకుంది. మోదీ ప్రభుత్వంలో జీ20 అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా నిర్వహించిన భారతదేశం ప్రపంచ దేశాల కితాబు అందుకుంది. కరోనా వేళ వ్యాక్సిన్ మైత్రి కార్యక్రమం కింద 99 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ అందించడం భారత ప్రతిష్టను మరింత ఇనుమడింప చేసింది. మోదీ పాలనలో కుదిరిన అనేక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు భారతదేశాన్ని ప్రపంచ వేదికపై కీలక భాగస్వామిగా నిలిపాయి. 38 దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదిరాయి. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో భాగంగా 44 యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాలు భారత్ లో ఉన్నాయి. సాంస్కృతిక సంపదను తిరిగి తీసుకురావడానికి చేసిన ప్రయత్నాల ఫలితంగా 668 అరుదైన కళాఖండాలు భారతదేశానికి తిరిగి వచ్చాయి. జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటించడానికి 177దేశాలు మద్దతు ఇచ్చాయి. ప్రపంచంలోని వివిధ దేశాలు ప్రధాని నరేంద్ర మోదీకి 32 అంతర్జాతీయ అవార్డులు ప్రదానం చేశాయి. ఈ పురస్కారాలు వ్యక్తిగత విజయాలకు కాదు, 140 కోట్ల భారతీయుల సామర్థ్యానికి, పెరుగుతున్న భారత ప్రతిష్టకు చిహ్నం. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భారత్ స్థాయి బలోపేతమైంది. నేడు భారతదేశం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. మూడో స్థానాన్ని లక్ష్యంగా దూసుకెళ్తోంది.

### ఆత్మనిర్భర్ భారత్ నుంచి వికసిత్ భారత్ వరకు

మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలు దేశీయ తయారీ, ఆవిష్కరణలకు


అసూయ అగ్ని కణం వంటిది, అది అంటుకున్న వారిని దహించేస్తుంది: గౌతమ బుద్ధుడు

కొత్త ఊపునిచ్చాయి. మొబైల్ ఫోన్ తయారీ, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి, సెమీకండక్టర్ రంగాల్లో భారత్ కొత్త అవకాశాలను సృష్టించింది. రక్షణ రంగంలో స్వదేశీ తయారీ పెరగడం ద్వారా దేశం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించింది. స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో ప్రపంచంలోని ప్రధాన కేంద్రాల్లో భారత్ ఒకటిగా మారింది. వేలాది కొత్త సంస్థలు, వందలాది యూనికార్న్‌లు యువతకు కొత్త అవకాశాలను తెరిచాయి. 2014లో దేశంలో కేవలం 500 స్టార్టప్ లు, కేవలం 4 యునికార్న్ లు మాత్రమే ఉన్నాయి. నేడు 2.06 లక్షల స్టార్టప్ లు, 120 యునికార్న్ లకు పెరిగాయంటే ఈ పథకం సాధించిన విజయాన్ని అర్థం చేసుకోవచ్చు.

PLI (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) పథకం తయారీ రంగంలో అద్భుతాలు చేసింది. ఇది దేశంలోని యువతకు 12 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించింది. భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 2014–15లో రూ.1.9 లక్షల కోట్ల నుంచి 2024–25 లో రూ.11.3 లక్షల కోట్లకు పెరిగింది. ఇది దాదాపు ఆరు రెట్ల వృద్ధి. ఒకప్పుడు భారతదేశం సాంకేతిక అవసరాల కోసం పూర్తిగా విదేశాలపై ఆధారపడి ఉండేది. కానీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం నేడు సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ కేంద్రంగా మారుతోంది. దేశంలో సెమీకండక్టర్ తయారీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సుమారు రూ.1.64 లక్షల కోట్ల పెట్టుబడి హామీతో 12 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టులు భారతదేశంలో ప్రత్యక్ష, పరోక్ష హైటెక్ ఉపాధిని సృష్టిస్తున్నాయి. ఇప్పుడు, "మేడ్ ఇన్ ఇండియా" చిప్స్ ప్రపంచానికి శక్తినిస్తాయి. భారతదేశం నేడు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉంది. 2014లో మన మొబైల్ ఫోన్లలో 90% దిగుమతి చేసుకున్నాం. నేడు మొబైల్ ఎగుమతులు అపూర్వమైన 163 రెట్లు పెరిగాయి. 2014లో కేవలం రెండు యూనిట్లతో పోలిస్తే నేడు దేశంలో 300కు పైగా తయారీ యూనిట్లు పనిచేస్తున్నాయి.

మోదీ ప్రభుత్వం ఈ 12 సంవత్సరాలలో భారతదేశ రక్షణ రంగం స్వావలంబన వైపు కీలకమైన ముందడుగు వేసింది. భారతదేశాన్ని ప్రధాన ఆయుధ దిగుమతిదారు నుండి ముఖ్యమైన తయారీదారు, ఎగుమతిదారుగా మార్చింది. భారతదేశ రక్షణ పరికరాలలో కనీసం 65% ఇప్పుడు దేశీయంగా తయారవుతున్నాయి. గతంలో సుమారు 65–70% దిగుమతులపై ఆధారపడేవాళ్లం. దేశీయ రక్షణ ఉత్పత్తి 2014–15 ఆర్థిక సంవత్సరంలో రూ.46,429 కోట్ల నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.1.54 లక్షల కోట్లకు రికార్డు స్థాయిలో పెరిగాయి. 2014 ముందు భారతదేశం కేవలం రూ.686 కోట్ల విలువైన రక్షణ పరికరాలను ఎగుమతి చేసింది. నేడు, మన రక్షణ ఎగుమతులు రూ.38,400 కోట్లు దాటాయి. నేడు, ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా దేశాలు భారతదేశ స్వదేశీ ఆయుధాలను కొనుగోలు చేస్తున్నాయి.

మోదీ ప్రభుత్వం ఈ 12 సంవత్సరాల ప్రయాణం "విశ్వాసం నుంచి వికాసం వరకు సాగిన కథ". మౌలిక వసతుల విస్తరణ, డిజిటల్ పరివర్తన, సంక్షేమ పథకాలు, సాంస్కృతిక పునరుజ్జీవనం, అంతర్జాతీయ ప్రతిష్ఠ – ఈ అన్ని అంశాలు కలిసి నవ భారత నిర్మాణానికి పునాది వేసిన దశాబ్దం. 2047 నాటికి "వికసిత్ భారత్" లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో దేశం ముందుకు సాగుతున్న వేళ, మోదీ ప్రభుత్వంలోని ఈ 12 సంవత్సరాలు ఆ ప్రయాణానికి పునాది వేసిన అధ్యాయంగా భారత రాజకీయ చరిత్రలో నిలిచిపోతుందనడంలో సందేహం లేదు.■


## మోదీ పథకాలు - ప్రజలకు అందుతున్న ఫలాలు

- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి పైగా ప్రజలకు ఉచిత రేషన్.
- జన్ ధన్ యోజన కింద 58 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు, వీటిలో 32 కోట్లకు పైగా మహిళలు.
- ప్రధాన మంత్రి ముద్రా యోజన ద్వారా 57.79 కోట్లకు పైగా రుణాలు మంజూరు.
- ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.12.75 లక్షలకు పెంపు.

# ఇది మోదీ భారత్

స్వతంత్ర భారతంలో ఈరోజు (10 జూన్ 2026) ప్రత్యేకమైనది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను ఒక విషయంలో అధిగమించి కొత్త రికార్డు సృష్టిస్తున్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికై ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం నిర్విరామ సేవలు అందించిన నాయకుడిగా ఇంతవరకు నెహ్రూ పేరిట ఉన్న ఘనతను మోదీ తిరగ రాస్తున్నారు. ఇది నిస్సందేహంగా చరిత్రాత్మక మైలురాయే. మోదీ పదవీకాలం నెహ్రూ కంటే ఎక్కువగా ఉండటమనేది కేవలం సంఖ్యాపరమైన రికార్డు కాదు; మోదీ హయాంలోనే స్వతంత్ర భారతం సరికొత్త అధ్యాయంలోకి ప్రవేశించిన విషయాన్ని ఇక్కడ గమనించాలి.


రాంనాథ్ కోవింద్
మాజీ రాష్ట్రపతి

భారతదేశ రాజకీయాల గమనం 2014, మే 26 నుంచి ఒక స్పష్టమైన మలుపు తీసుకుంది. మహాత్మాగాంధీ, సర్దార్ పటేల్, బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సి.రాజగోపాలాచారి, కె.ఎమ్.మున్షీ వంటి ఆధునిక భారత నిర్మాతలు ఆశించిన భారతీయత వైపు ఈ కాలంలోనే అడుగులు పడ్డాయి. వీరంతా భారతదేశ వారసత్వాన్ని చూసుకుని గర్వించేవారు. మన ప్రాచీన సంస్కృతినీ, నాగరికతనూ మళ్లీ ఘనంగా పునర్నిర్మించాలని ఆశించారు. ఆర్థిక రంగంలో

- ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద రైతులకు సంవత్సరానికి రూ.6,000 నగదు సహాయం. ఇప్పటివరకు 11 కోట్ల మందికి పైగా రైతులకు రూ.4.3 లక్షల కోట్లు బదిలీ.
- గత 12 ఏళ్లలో కిసాన్ క్రెడిట్ కార్డు (KCC) పథకం కింద 7.71 కోట్ల మంది రైతులకు సుమారు రూ.10 లక్షల కోట్ల రుణాలు.
- ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ యోజన కింద 60 కోట్లకు పైగా వైద్య బీమా.
- ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ద్వారా ఇప్పటివరకు 58.09 కోట్ల మందికి పైగా ప్రజలు లబ్ధి.
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్ల పక్కా ఇళ్లు.
- ప్రధాన మంత్రి స్వనిధి యోజన కింద 74 లక్షల మందికి పైగా వీధి వ్యాపారులు రుణాలు.
- స్టాండప్ ఇండియా కింద ఎస్సీ/ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రూ.15,000 కోట్లకు పైగా రుణాలు.
- ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన కింద 30 లక్షల మంది సాంప్రదాయ కళాకారులకు నైపుణ్యం ఆధారిత రుణాలు.
- ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 11 కోట్ల మంది మ హిళలకు ఉచిత గ్యాస్ (LPG) కనెక్షన్లు.
- లఖ్ పతి దీదీ యోజన కింద 3 కోట్ల మందికి పైగా మహిళలు లబ్ధి.
- 4.5 కోట్లకు పైగా ప్రధాన మంత్రి సుకన్య సమృద్ధి ఖాతాలు.
- భద్రతా దళాలలో మహిళా అధికారుల సంఖ్య 3,000 నుండి 11,000 కు పెరిగింది.
- గత 12 సంవత్సరాలలో 23 కొత్త ఎయిమ్స్, వైద్య కళాశాలలు.
- మిషన్ ఇంద్రధనుష్ ద్వారా 5.4 కోట్ల మందికి పైగా పిల్లలకు ఉచిత టీకాలు.
- స్వచ్ఛ భారత్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 12 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం.
- జల్ జీవన్ మిషన్ కింద ఇప్పుడు 16 కోట్లకు పైగా కుటుంబాలు నల్లా కనెక్షన్లు.
- సౌభాగ్య యోజన ద్వారా దేశవ్యాప్తంగా అన్ని గృహాలకు 100% విద్యుదీకరణ.

ప్రధాని మోదీ రాజాజీ నమూనా అయిన 'సమ్మిళిత అభివృద్ధి'ని ముందుకు తీసుకెళ్లారు. నెహ్రూ యావత్ ఆర్థిక వ్యవస్థను కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో నడిపించాలనే విధానాన్ని పాటించారు. ఈ 'కమాండ్ అండ్ కంట్రోల్' నమూనాను రాజాజీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన అనుమానించినట్లే నెహ్రూ అభివృద్ధి నమూనా దేశంలో 'కోటా, పర్మిట్, లైసెన్స్ రాజ్'కు దారితీసింది.

## చైతన్యవంతమైన ప్రజాస్వామ్య దేశం

ఇక రాజకీయ విధానాలకు వస్తే, 1949 నవంబర్ 25న రాజ్యాంగ పరిషత్ ముగింపు ఉపన్యాసంలో డాక్టర్ అంబేద్కర్ ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. 2,500 సంవత్సరాలకు పూర్వం బౌద్ధ సంఘాల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య లక్షణాలు ఉండేవనీ, ఆ సంఘాలు ఆనాటి రాజకీయ సంస్థల నుంచి ప్రజాస్వామ్య పద్ధతులను స్వీకరించి, అవలంబించి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. కానీ, స్వతంత్ర భారత పాలకులు మన ప్రజాస్వామ్యానికి పాశ్చాత్య దేశాలే మూలమనే వాదనను విద్యార్థులు, న్యాయకోవిదులపై రుద్దారు. ఇక ఇప్పుడు భారతదేశమే ప్రజాస్వామ్యానికి తల్లి అని ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికలపై చాటిచెబుతున్నారు. భారతదేశ ప్రాచీన ప్రజాస్వామ్య నైతికతను, పద్ధతులను ప్రస్తావిస్తున్నారు. మన దేశం అత్యంత ప్రాచీనమైనది మాత్రమే కాదనీ, అత్యంత పెద్దది, అత్యంత చైతన్యవంతమైన ప్రజాస్వామ్య దేశమనే వాస్తవాన్ని ప్రపంచం ఇప్పుడు గుర్తిస్తోంది. దేశంలో ఎన్నికల సంక్లిష్టత అంతకంతకు పెరుగుతోంది. 1951-52 సాధారణ ఎన్నికల్లో కేవలం 53 రాజకీయ పార్టీలే తలపడ్డాయి. 2024కు వచ్చేసరికి ఏకంగా 744 పార్టీలు ఎన్నికల్లో పాల్గొన్నాయి. నెహ్రూ హయాంతో పోలిస్తే ప్రజల ఆకాంక్షలు విపరీతంగా పెరిగాయి. వాటిని నెరవేర్చడం, ప్రజలతో బలమైన విశ్వాస బంధాన్ని నిలుపుకోవడం ప్రధాని సాధించిన అసాధారణ విజయం. నెహ్రూ పదవీకాలం చివరిదశలో ప్రజాదరణను కోల్పోవాల్సి రాగా, మోదీ ప్రజాదరణ రేటింగ్‌లు మాత్రం స్థిరంగా అత్యున్నత స్థాయిలో కొనసాగుతున్నాయి. 1950వ దశకం నుంచి 70ల వరకూ ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన అనేకమంది నాయకులు సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగారు. 21వ శతాబ్దం వచ్చేసరికి నాయకులు పదవిలో స్వల్పకాలం మాత్రమే నిలిచే ధోరణి కనిపిస్తోంది. అయితే, దీనికి మోదీ మినహాయింపుగా నిలుస్తున్నారు.

ఆత్మగౌరవం, ఆత్మాభిమానం లేని ఏ జాతీ బలంగా, గౌరవప్రదంగా ఎదగలేదన్నది అక్షర సత్యం. భారత్ అనేక శతాబ్దాల పాటు నాగరికత, సాంస్కృతిక రంగాల్లో గొప్ప వైభవ, ప్రాభవాలతో వెలిగింది. అటు తర్వాత వలస పాలకుల వల్ల కలిగిన న్యూనతా భావపు విషపునీడ స్వాతంత్ర్యం వచ్చినా సరే సుదీర్ఘకాలం కొనసాగింది. థామస్ బాబింగ్టన్ మెకాలే ఆలోచనలనూ లక్ష్యాలనూ ఒంటబట్టించుకున్న అల్పసంఖ్యాక ఉన్నతవర్గం భారతీయులపై పెత్తనం చలాయించింది. నెహ్రూ హయాం, ఆ తదుపరి కాలంలో భారతీయతకు సంబంధించిన చాలా విషయాల పట్ల ఉన్నత వర్గాల్లో ఒక రకమైన సంకోచం, ఇబ్బంది కనిపించేది. భారతీయ భాషల్లో మాట్లాడే వారిని వారు తక్కువగా చూసేవారు. విదేశీ సిద్ధాంతాలు, పద్ధతులకు పట్టం కట్టి ప్రాచీన భారతీయ సంప్రదాయాలను, సాంస్కృతిక ఆచారాలను, ప్రతీకలను విస్మరించారు. దాంతో మన జాతిలో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత కొరవడ్డాయి. ఇలాంటి పరిస్థితిని సరిదిద్దడానికి ప్రధాని మోదీ భారతీయ భాషలను, వ్యవస్థలను, చిహ్నాలను, నమ్మకాలను అగ్రభాగాన నిలిపారు. నేడు మనవాళ్లు భారతీయులమని సగర్వంగా చెప్పుకొంటున్నారు. నేను పలు దేశాలను సందర్శించినప్పుడు చాలామంది భారత సంతతి ప్రజలు తమలో కొత్తగా ఉప్పొంగుతున్న గర్వాభిమానాలను నాతో పంచుకున్నారు.

## వలసవాద మనస్తత్వాన్ని వదిలించుకుంటాం

భారతీయులు 2035 నాటికి మానసిక వలసవాదం నుంచి పూర్తిగా విముక్తి పొందాలని నిరుడు ఒక కార్యక్రమంలో ప్రధాని మోదీ ఎలుగెత్తి చాటారు. మెకాలే వారసత్వంలో పాతుకుపోయిన వలసవాద మనస్తత్వాన్ని పదేళ్లలో వదిలించుకుంటామని జాతీయ స్థాయిలో ప్రతిన పూనాల్సిందిగా ఆయన ప్రజలకు పిలుపిచ్చారు. భారత్ ఎంతో ఆత్మవిశ్వాసంతో నూతన అభివృద్ధి నమూనాగా ఎదుగుతోందని ఆయన ఉద్ఘాటించారు. ఇక్కడ మాకు బంధువైన ఒక కుర్రాడి గురించి చెప్పాలి. అతడు వయసులో చిన్నవాడే కానీ చాలా విషయాలు తెలిసినవాడు. తన పరిణతిని, తన తరం ఆలోచనలను ప్రతిబింబించేలా ఒక మాట చెప్పాడు. మీరు నెహ్రూ ఇండియాలో పెరిగితే, తాను మోదీ భారత్‌లో పెరుగుతున్నానని వ్యాఖ్యానించాడు.■

# మోదీ సహకారంతో తెలంగాణ అభివృద్ధి

దేశ చరిత్రలోనే అత్యధిక కాలం నిరంతరాయంగా పదవిలో కొనసాగిన ప్రజల చేత ఎన్నికైన ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ జూన్ 10న ఒక కొత్త చరిత్ర సృష్టించారు. వరుసగా 4,399 రోజులు ప్రధాని పదవిలో కొనసాగి జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న ఈ రికార్డును నరేంద్ర మోదీ అధిగమించారు. ఈ ఘనత సాధించిన సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు, విజయాలను కాంక్షించారు. ఇటు తెలంగాణలోనూ బిజెపి నాయకులు, కార్యకర్తలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి దిల్లీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని శ్రీమహాశక్తి ఆలయంలో, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె. అరుణ షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా. కె.లక్ష్మణ్ నార్సింగిలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ ఆలయాల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు మోదీ యోగక్షేమాలను కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోదీ పదేళ్ల పాలన దేశ దశను, దిశను మార్చేసిందని పార్టీ నేతలు అభిప్రాయపడ్డారు. మోదీపై దేవుడి ఆశీస్సులు, ప్రజల దీవెనలు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు గారు మాట్లాడుతూ.. "ప్రజాసేవ, సుపరిపాలన, దేశ భద్రత.. ఇలా ప్రతి విషయంలోనూ మోదీ దేశాన్ని ప్రపంచ వేదికపై తలెత్తుకునేలా చేస్తున్నారు. గత పన్నెండు ఏళ్లలో భారత్‌ను ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే. ఆయన నాయకత్వంలో దేశం 'వికసిత్ భారత్' వైపు దూసుకుపోతోంది." కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి



ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా తెలంగాణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, లక్షల కోట్ల రూపాయల విలువైన నిధులు, ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు అందించిందని రాంచందర్ రావు స్పష్టం చేశారు. 2014కు ముందు యూపీఏ కాలంలో కేంద్ర పన్నుల పంపిణీ రాష్ట్రాలకు కేవలం 32 శాతం మాత్రమే ఉండేదని, అప్పట్లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ రాష్ట్రాలకు అధిక వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారన్నారు. ఆయన ప్రధానమంత్రి అయిన తర్వాత 14వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు పన్నుల పంపిణీని ఏకంగా 42 శాతానికి పెంచారని, ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్మూకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారడంతో ప్రస్తుతం రాష్ట్రాలకు 41 శాతం పన్నుల పంపిణీ కొనసాగుతోందని వివరించారు. దీనికి తోడు ఆర్థిక సంఘం సిఫారసులు, స్థానిక సంస్థలకు కేటాయింపులు కలిపి దాదాపు 49 శాతం వరకు కేంద్ర వనరులు రాష్ట్రాలకే చేరుతున్నాయని, ఇది దేశ చరిత్రలోనే రాష్ట్రాలకు జరిగిన అత్యధిక వనరుల బదిలీ అని చెప్పారు. తెలంగాణకు కేంద్రం ద్వారా పన్నుల పంపిణీ, గ్రాంట్లు, ప్రత్యేక సహాయం రూపంలో గణనీయమైన నిధులు అందాయని, 2014 నుండి 2024 వరకు లక్ష కోట్ల రూపాయలకు పైగా గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ అందించిందని తెలిపారు. ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం కింద తెలంగాణకు 2020-21లో రూ.358 కోట్లు లభించగా, 2025-26 నాటికి అది దాదాపు పది రెట్లు పెరిగి రూ.4,209 కోట్లకు చేరుకుందన్నారు. రైల్వే రంగంలో తెలంగాణకు పెద్దపీట దక్కిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం 2014-15లో



ఎక్కువగా పని చేయడం, తక్కువగా తినడం, మితంగా మాట్లాడ్డం మంచివారి లక్షణాలు: జగన్నాథ పండితుడు

రాష్ట్రానికి కేవలం రూ.258 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించగా, 2024–25లో అది రూ.5,336 కోట్లకు పెరిగిందన్నారు. సికింద్రాబాద్–విశాఖపట్నం, సికింద్రాబాద్–తిరుపతి, హైదరాబాద్–బెంగళూరు వంటి మార్గాల్లో వందేభారత్ రైళ్లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్స్ కింద తెలంగాణలో 50 కు పైగా ప్రదేశాలను గుర్తించగా, వాటిలో కొన్ని ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు. తెలంగాణలో రైల్వే మార్గాలు 100 శాతం విద్యుదీకరణ జరిగిందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 40కి పైగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారన్నారు. 2014 తర్వాత తెలంగాణలో మొత్తం 437 రైల్ అండర్ బ్రిడ్జిలు, రైల్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణమయ్యాయని తెలిపారు.

రోడ్డు, విమానయాన, విద్యా, వైద్య రంగాలలో కూడా తెలంగాణకు కేంద్రం పెద్దపీట వేసిందని రాంచందర్ రావు వివరించారు. ఉడాన్ పథకం కింద హైదరాబాద్ నుండి 22 కొత్త విమాన మార్గాలు ప్రారంభమయ్యాయన్నారు. రోడ్డు రవాణా రంగంలో తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు గణనీయంగా పెరిగిందన్నారు. భారతమాల ప్రాజెక్టు, ఆర్థిక కారిడార్ల ద్వారా రాష్ట్రానికి మెరుగైన అనుసంధానం ఏర్పడిందని, హైదరాబాద్ – బెంగళూరు ఎకనామిక్ కారిడార్, సూరత్ – చెన్నై ఎకనామిక్ కారిడార్, హైదరాబాద్ – విశాఖపట్నం కారిడార్ వంటి ప్రాజెక్టులు తెలంగాణ అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. విద్యా రంగంలో జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి తదితర జిల్లాల్లో కొత్త నవోదయ విద్యాలయాలు మంజూరై, విద్యా సదుపాయాలు విస్తరించాయన్నారు. బ్రాడ్‌కాస్టింగ్, మీడియా రంగంలో కొత్త ఎఫ్‌ఎం రేడియో సేవలు ప్రారంభమయ్యాయన్నారు. హైదరాబాద్‌లోని నైపర్ (NIPER)లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, బీబీనగర్‌లో ఎయిమ్స్ (AIIMS) కూడా ప్రారంభమయ్యాయన్నారు. ఇవన్నీ తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారానికి నిదర్శనాలని తెలిపారు. పుణే–హైదరాబాద్ జాతీయ రహదారి ఆరు లేన్ల విస్తరణ, హైదరాబాద్ ప్రాంతంలో వివిధ పైప్‌లైన్ ప్రాజెక్టులు, గిరిజన విశ్వవిద్యాలయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, మంచిర్యాల–వరంగల్ రైల్వే సెక్షన్, నాగ్‌పూర్–విజయవాడ కారిడార్ వంటి అనేక కీలక ప్రాజెక్టులు భారతమాల, ఇతర పథకాల కింద వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు.

రాష్ట్రంలో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద 1.32 కోట్ల జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరుచుకున్నాయన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద 92.4 లక్షల మంది, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద 1.92 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి ముద్రా యోజన కింద తెలంగాణలో రూ.86,600 కోట్లకు పైగా రుణాలు పంపిణీ అయ్యాయని, అటల్ పెన్షన్ యోజన కింద 26.9 లక్షల మంది సభ్యులుగా చేరారన్నారు. పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించగా, తెలంగాణలో ఏకంగా 7.61 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని, దేశంలోనే అత్యధిక లబ్ధిదారులు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటిగా నిలిచిందని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం కింద తెలంగాణలో 33.2 లక్షల కార్డులు జారీ అయ్యాయని, జల్ జీవన్ మిషన్ ద్వారా 53.9 లక్షల గ్రామీణ కుటుంబాలకు ఇంటింటికీ తాగునీటి కనెక్షన్లు అందించారని అన్నారు. ఉజ్వల యోజన కింద 11.8 లక్షల గ్యాస్ కనెక్షన్లు పేద కుటుంబాలకు అందాయని, జనఔషధి కేంద్రాల ద్వారా తక్కువ ధరలకే నాణ్యమైన జనరిక్ మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద తెలంగాణలో 182.7 లక్షల ఆయుష్మాన్ కార్డులు జారీ అయ్యాయని, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచిత రేషన్ పంపిణీ ద్వారా తెలంగాణలో 1.92 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6,000 ఆర్థిక సహాయం అందుతుండగా, తెలంగాణలో 30.4 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. "మోదీ అంటే అభివృద్ధి – అభివృద్ధి అంటే మోదీ" అని తాము బలంగా నమ్ముతున్నామన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలో లేకపోయినా మోదీ ప్రభుత్వం ఎలాంటి వివక్ష లేకుండా రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని స్పష్టం చేశారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

## ప్రధాని మోదీ 12 ఏళ్ళ పాలన:

# 140 కోట్ల మంది సమష్టి సంకల్పం, స్వప్నం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం విశ్వాసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితమైన 12 వసంతాలు పూర్తి చేసుకుంది. 'సంకల్పం నుంచి సిద్ధి'కి సాగిన ఈ సువర్ణ యుగం, భారతదేశ అభివృద్ధి, భద్రత, ఆర్థిక సంస్కరణ, ప్రపంచ ప్రతిష్టలకు సంబంధించి అపూర్వమైన వృద్ధిని సాధించింది. కాంగ్రెస్ ఈ దేశానికి అనిశ్చితిని, అవినీతిని, బలహీన నాయకత్వాన్ని వారసత్వంగా విడిచివెళ్ళగా ప్రధానమంత్రి మోదీ భారతదేశానికి ఆత్మవిశ్వాసం, సుపరిపాలన, అభివృద్ధిలతో కూడిన ఒక సరికొత్త గుర్తింపును ఇచ్చారు. నేడు ప్రపంచం భారత్‌ను కేవలం ఒక ప్రాంతీయ శక్తిగా మాత్రమే కాకుండా, 21వ శతాబ్దపు అత్యంత శక్తిమంతమైన దేశాల్లో ఒకటిగా చూస్తోంది. కాంగ్రెస్ ఇన్నేళ్లుగా రాజకీయాన్ని కేవలం వంశపారంపర్య వారసత్వాన్ని కాపాడుకునే సాధనంగా భావిస్తే, ప్రధాని మోదీ దానిని 'కుటుంబం కంటే దేశమే మిన్న', 'అధికారం కంటే సేవయే మిన్న' అనే ఒక మహోన్నత లక్ష్యంగా పునర్నిర్వచించారు.

**నితిన్ నబిన్**
బిజెపి జాతీయ అధ్యక్షుడు



2014లో ప్రధానమంత్రి మొదటగా దేశానికి 'సమష్టి ఆలోచన'ను అందించారు. ఆ తర్వాత ప్రజల నమ్మకంతో ఆ ఆలోచనను 'సమష్టి సంకల్పం'గా మార్చారు. నేడు ఆ సంకల్పమే 'వికసిత్ భారత్' రూపంలో ఒక సువిశాలమైన 'సమష్టి స్వప్నం'గా రూపాంతరం చెందింది. ఈ గొప్ప మార్పు మౌలిక సదుపాయాల రంగంలో వచ్చిన అపూర్వమైన విప్లవంతో ప్రారంభమైంది. 2014కు ముందు దేశం కనీస వసతుల కొరతతో కొట్టుమిట్టాడుతుండేది. ఈ మార్పు క్షేత్రస్థాయిలో చూపిన ఫలితం ఏమిటంటే 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మాణమయ్యాయి. నూటికి నూరు శాతం విద్యుద్దీకరణ జరిగింది, ఎక్స్‌ప్రెస్‌వేల నెట్‌వర్క్ ఏడు రెట్లు పెరిగింది. విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 165కు చేరింది. ఈ కాలం వలసరాజ్యాల మనస్తత్వం నుంచి మన

## మోదీ 12 ఏళ్ల పాలనపై ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన నితిన్ నబీన్

బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ జూన్ 9న ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఒక ప్రత్యేక ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ 12 ఏళ్ల పాలన" అనే ఇతివృత్తంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శులు అరుణ్ సింగ్, దుష్యంత్ గౌతమ్, తరుణ్ చుగ్, ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా, అలాగే లోక్‌సభ ఎంపీ డాక్టర్ సంజయ్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో సాధించిన విజయాలు, సంక్షేమ పథకాలు, దేశ నిర్మాణంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను నితిన్ నబిన్ ఈ ప్రత్యేక ప్రదర్శనలో ఆసక్తిగా తిలకించారు.

**ఈ ప్రదర్శనలో ముఖ్యంగా:**

- పేదల సంక్షేమం, సామాజిక న్యాయం
- మహిళా సాధికారత, యువతకు నూతన అవకాశాలు
- మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విప్లవం
- 'వికసిత్ భారత్' (అభివృద్ధి చెందిన భారత్) విజన్ మొదలైన అంశాలకు సంబంధించిన కీలక విజయాలను, మైలురాళ్లను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు.

**సేవ, సుపరిపాలనలో సరికొత్త ప్రమాణాలు**

ఈ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లలో భారతదేశం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమ


ప్రతిభా పాటవాలు సూర్యకిరణాల వలె విస్తరిస్తాయి, అవి కేంద్రీకృతమైతే ప్రకాశిస్తాయి: స్వామి వివేకానంద

రంగాలలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పిందని అన్నారు. "అంత్యోదయ స్ఫూర్తితో, అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తికి సైతం అందేలా ప్రభుత్వం అపూర్వమైన కృషి చేసింది. మహిళలు, యువత, రైతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), ఇతర వెనుకబడిన తరగతులు (ఓబిసి), సమాజంలోని ఇతర వెనుకబడిన వర్గాల సాధికారత కోసం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం," అని ఆయన పేర్కొన్నారు. నేడు భారతదేశం 'వికసిత్ భారత్@2047' లక్ష్యం వైపు పూర్తి ఆత్మవిశ్వాసంతో దూసుకుపోతోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలోని ప్రతి పౌరుడు ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో భాగస్వామి అవుతున్నారని ఆయన స్పష్టం చేశారు.



విముక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. వలసవాద నిర్మూలన ఆరంభాన్ని సూచిస్తుంది. చారిత్రక ప్రదేశాలను లోక్ కళ్యాణ్ మార్గ్, కర్తవ్య పథ్, సేవా తీర్థ్‌గా మార్చడం మన సాంస్కృతిక పునరుజ్జీవనానికి సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

నేటి యువత కేవలం 'ఉద్యోగాలు వెతికేవారు'గా కాకుండా 'ఉద్యోగాలు ఇచ్చేవారు'గా మారుతున్నారు. రెండు లక్షలకు పైగా స్టార్టప్‌లు, 125కు పైగా యూనికార్న్‌లతో (వందకోట్ల డాలర్ల మార్కెట్ విలువ చేరుకొన్న స్టార్టప్ లు) భారతదేశం 'మానవ వనరుల' నుంచి 'వస్తూత్పత్తి' వైపు దూసుకుపోతోంది. అదేవిధంగా, దేశంలో 'మహిళా అభివృద్ధి' నుంచి 'మహిళల నేతృత్వంలోని అభివృద్ధి' వైపు మార్పు కనిపిస్తోంది. ఇక్కడ 3 కోట్లకు పైగా 'లఖ్ పతి దీదీలు', భద్రతా దళాలలో మహిళా అధికారుల సంఖ్య నాలుగు రెట్లు పెరగడం నారీ శక్తి సాధికారతను ప్రతిబింబిస్తోంది. పేదల సంక్షేమ రంగంలో, 25 కోట్ల మంది దారిద్ర్య రేఖకు ఎగువకు తీసుకురావడం జరిగింది. నాలుగు కోట్ల పక్కా ఇళ్లు, 44 కోట్లకు పైగా పౌరులకు ఆయుష్మాన్ రక్షణ కవచం, పీఎం ముద్ర యోజన కింద రూ.40 లక్షల కోట్ల విలువైన పూచీకత్తు లేని రుణాలు దీనికి పునాదిగా నిలిచాయి. జన్ ధన్-ఆధార్-మొబైల్ (జామ్) త్రయం, యూపీఐ యుగంలో ఇప్పుడు భారతదేశం వార్షిక డిజిటల్ లావాదేవీలలో రూ.314 లక్షల కోట్ల అద్భుతమైన మైలురాయిని చేరుకొని ప్రపంచ డిజిటల్ చెల్లింపులలో 49 శాతం వాటా కలిగి ఉంది.

ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో సరిహద్దుల అభివృద్ధికి ఇచ్చిన వ్యూహాత్మక ప్రాధాన్యం జాతీయ విధానంలో ఒక తీవ్రమైన మార్పును సూచిస్తుంది. ఒకప్పుడు భారతదేశపు 'చివరి గ్రామాలు'గా నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు ఇప్పుడు 'మొదటి గ్రామాలు'గా, కేంద్ర బిందువుగా మారాయి. చివరగా, 500 సంవత్సరాల నిరీక్షణ తర్వాత, భవ్యమైన రామాలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ ధామ్, మహాకాల్ మహా లోక్ పునరుద్ధరణ మన సాంస్కృతిక జాతీయవాదం నాగరికత చైతన్యాన్ని పునరుజ్జీవింపజేస్తున్నాయి. నేడు భారతదేశం అంతర్గతంగా నిరంతరం బలోపేతం కావడమే కాకుండా ప్రపంచ వేదికపై ఒక అగ్రరాజ్యంగా వేగంగా మార్పు చెందింది. మోదీ 32 దేశాల నుండి అత్యున్నత పౌర పురస్కారాలను అందుకోవడం అజరామరమైన భారతీయ చింతనకు, 140 కోట్ల మంది దేశప్రజల కృషికి దక్కిన గౌరవం. ■



మే 27న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు సమక్షంలో పార్టీలో చేరిన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, హుజూర్‌నగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు



# అమరవీరులు కలలు కన్న తెలంగాణను పునర్నిర్మించుకుందాం

## రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో నితిన్ నబీన్ పిలుపు

రాష్ట్రంలో అవినీతి పాలనకు చరమగీతం పాడి, తెలంగాణ అమరవీరులు కలలు కన్న తెలంగాణను పునర్నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. తెలంగాణను కొందరు ఏటీఎంలాగా మార్చుకుని కాంగ్రెస్ జేబులు నింపుతున్నారని విమర్శించారు. దీనిని అడ్డుకునేందుకు బిజెపి కార్యకర్తలంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. జూన్ 2న బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఢిల్లీ తెలంగాణ భవన్ వేదికగా సాగిన ఈ ఉత్సవాల్లో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో తెలంగాణ ఉద్యమ చరిత్ర, బిజెపి నేతల భాగస్వామ్యంపై పలు చిత్రపటాలను ప్రదర్శించారు. తెలంగాణ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో నితిన్ నబీన్ తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, బిజెపి తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలందరికీ నితిన్ నబీన్ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన చారిత్రాత్మక ప్రజా ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నితిన్ నబీన్ ప్రసంగిస్తూ.. "మొదటి నుంచీ బిజెపి చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా ఉంది. అప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని నమ్ముతూ వచ్చింది. అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో జార్ఖండ్, చత్తీస్ గఢ్, ఉత్తరాఖండ్ లాంటి రాష్ట్రాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా ఏర్పాటు చేశాం. తెలంగాణ విషయంలో కూడా మేం మద్దతు తెలిపాం. తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాం. ప్రతి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలనే సంకల్పంతో పనిచేస్తున్నాం. హైదరాబాద్ రాష్ట్రాన్ని నిజాం చెర నుంచి విడిపించిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ఈ సందర్భంగా మనమంతా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం అనంతరం ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది. ఆయన అడుగు జాడల్లోనే


అన్నదానం ఆకలి తీర్చితే అక్షరదానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది

మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ.. వాటి అభివృద్ధికి పాటుపడుతున్నారు.

తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారు. అలాగే ఈ పోరాటంలో అసువులు బాసిన అమర వీరులకు శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. వారు కలలు కన్న తెలంగాణను నిర్మించుకోవడంలో ఇప్పుడు కాస్త వెనుకబడ్డాం. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి కోసం, అమరవీరులు కలలు కన్న తెలంగాణను నిర్మించుకునేందుకు బిజెపి పోరాటం చేస్తుంది. తెలంగాణ సాధనలో తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ కృషి కూడా మరువలేనిది. పార్లమెంటులో ఆమె తెలంగాణ కోసం గొంతెత్తి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. జార్ఖండ్ ఏర్పాటు చేసేటప్పుడు కూడా ఆర్జేడీ పార్టీ అనవసర రాద్ధాంతం చేసింది. కానీ జార్ఖండ్ ఏర్పడిన తర్వాత ఆ రాష్ట్రం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కాంగ్రెస్ 1969లో దమన కాండ జరిపింది. ఎంతో మంది విద్యార్థుల మరణానికి కారణమైంది. కానీ బిజెపి మాత్రం తెలంగాణ ఏర్పాటులో ఇచ్చిన మద్దతు చాలా గొప్పది. 1997లో కాకినాడ సభలో తెలంగాణ ఏర్పాటు గురించి స్పష్టంగా హామీ ఇచ్చాం. అప్పుడు కేవలం రాజకీయంగా చేసిన వాగ్దానం కాదు.. తెలంగాణ కోసం బిజెపి సంకల్పంతో చెప్పిన మాటలు. తెలంగాణ అభివృద్ధికి, తెలంగాణ ప్రజల సంస్కృతిని కాపాడేందుకు బిజెపి కృషి చేస్తుంది. 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు చేస్తామని ప్రకటించి.. మోసం చేసిన విషయం మీ అందరికీ గుర్తుండే ఉంటుంది. దీంతో తెలంగాణలోని అనేక మంది యువతీ యువకులు ప్రాణత్యాగాలు చేశారు.

గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి కోసం.. వికసిత భారత్ లో తెలంగాణను భాగస్వామ్యం చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నాం. 31 లక్షల మంది తెలంగాణ రైతులకు పీఎం కిసాన్ యోజన నిధులు, 75 లక్షలకు పైగా లబ్ధిదారులకు ముద్ర యోజన రుణాలు, 1.27 కోట్ల జనధన్ ఖాతాలు, ఆయుష్మాన్ కార్డులను అందజేశాం. రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను భారీగా తెలంగాణకు మంజూరు చేశాం. బీబీనగర్ లో ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థను ఇచ్చాం. 2047 నాటికి వికసిత భారత్ సాధించాలన్న లక్ష్యంతో పాటు సమృద్ధ తెలంగాణ ఏర్పాటు చేసేందుకు పాటుపడతాం. తెలంగాణ ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందజేస్తాం. బిజెపి నేతృత్వంలో అమరవీరులు కలలు కన్న తెలంగాణను నిర్మించుకుందాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి వికాసానికి పాటుపడుతాం. " అని నితిన్ నబీన్ అన్నారు.

### త్యాగాల ఫలితమే తెలంగాణ: రాంచందర్ రావు

యువకులు, విద్యార్థులు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు చేసిన అపారమైన త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని ఈ సమావేశంలో ప్రసంగించిన ఎన్. రాంచందర్ రావు గుర్తుచేశారు. తెలంగాణ ఆకాంక్ష కోసం 1,200 మందికి పైగా యువకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి సుదీర్ఘ పోరాటం, బలిదానాల వల్లే దశాబ్దాల కల సాకారమైందని భావోద్వేగంగా పేర్కొన్నారు. "తెలంగాణ అనేది కేవలం ఒక సాధారణ రాష్ట్రం కాదు.. దీని ఏర్పాటు వెనుక తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆత్మగౌరవం, అసంఖ్యాక త్యాగాలతో కూడిన ఒక సుదీర్ఘ ఉద్యమం ఉంది" అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రజాస్వామ్య, పార్లమెంటరీ ప్రక్రియ ద్వారానే సిద్ధించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో భారతీయ జనతా పార్టీ పోషించిన కీలక పాత్రను గుర్తుచేస్తూ.. పార్లమెంట్ లో తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌కు బేషరతుగా, అచంచల మద్దతు పలికిన అప్పటి లోక్‌సభ ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ స్మరించుకుంటూ "అప్పట్లో సుష్మా స్వరాజ్ పార్లమెంట్‌లో తెలంగాణ కోసం బలంగా నిలబడకపోతే, తెలంగాణ గొంతు అంత శక్తివంతంగా వినిపించేది కాదు. తెలంగాణ ప్రజలు ఆమె చేసిన సహకారాన్ని ఎల్లప్పుడూ కృతజ్ఞతతో గుర్తుంచుకుంటారు" అని కొనియాడారు.

ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన నేపథ్యంలో, ఇప్పుడు మన ప్రయాణం మరింత అభివృద్ధి, ప్రగతి వైపు సాగాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ



నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 'వికసిత్ భారత్' (వికసిత భారతదేశం) అనే బృహత్ సంకల్పంలో భాగంగా మనమంతా కలిసికట్టుగా 'వికసిత్ తెలంగాణ' లక్ష్యం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ఉన్న బంధాన్ని ప్రస్తావిస్తూ.. రెండు రాష్ట్రాలు పరస్పర స్నేహంతో, ఆరోగ్యకరమైన అభివృద్ధి పోటీతో ముందుకు సాగాలని రాంచందర్ రావు అభిప్రాయపడ్డారు. "తెలుగు ప్రజలమైన మనకు రెండు రాష్ట్రాలు ఉన్నాయి. మన మధ్య ఎటువంటి ద్వేషాలు, విభేదాలు ఉండకూడదు.. కేవలం అభివృద్ధిలో మాత్రమే ఆరోగ్యకరమైన పోటీ ఉండాలి. రెండు రాష్ట్రాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా పరస్పర స్నేహం, సంపూర్ణ సహకారం (కోఆపరేషన్) ఉంటేనే ఉభయ రాష్ట్రాలు ప్రగతి పథంలో ముందుకు దూసుకుపోగలవు. 'వికసిత్ తెలంగాణ', 'వికసిత్ ఆంధ్రప్రదేశ్'లు కలిసికట్టుగా అడుగులు వేసినప్పుడే 'వికసిత్ భారత్' స్వప్నం సాకారమవుతుందని" రాంచందర్ రావు స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి: కిషన్ రెడ్డి

ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ.. "తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం, నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రజలు అనేక రకాల ఉద్యమాలు చేశారు. వీధుల్లో తెలంగాణ నినాదం చేస్తున్న హైస్కూల్ పిల్లలను ఆ రోజు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తుపాకులతో కాల్చి చంపించింది. ఆ సమయంలో కేంద్రంలో ఇందిరా గాంధీ అధికారంలో ఉన్నారు. దాదాపు 320 మంది ప్రాణ త్యాగం చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడా ఇంతమంది ఆత్మ బలిదానం చేసుకున్న ఉద్యమం చరిత్రలో లేదు. తెలంగాణ పోరాటంలో 4 కోట్ల మంది ముందుకొచ్చి కొట్లాడారు. మలి దశ ఉద్యమం సమయంలో ఢిల్లీలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమాన్ని నిర్ధాక్షిణ్యంగా అణిచివేసింది. ఢిల్లీలో యాది రెడ్డి అనే తెలంగాణ విద్యార్థి పార్లమెంటు దగ్గర బలిదానం చేసుకున్నాడు. దీంతో ఉద్యమం దేశవ్యాప్తంగా మార్మోగింది. తన చావుకు కాంగ్రెస్, సోనియా గాంధీ కారణమని లేఖ రాసి మరీ ఆత్మ బలిదానం చేసుకున్నారు. రాజ్‌నాథ్ సింగ్, సుష్మా



స్వరాజ్ కలిసి పార్లమెంటులో తెలంగాణ కోసం గొంతెత్తారు. అప్పట్లో ఒక్క తెలంగాణ నుంచి ఒక్క బిజెపి ఎంపీ కూడా లేరు. కానీ దేశంలోని బిజెపి ఎంపీలంతా తెలంగాణ ఏర్పాటు కోసం కాంగ్రెస్ పార్టీని నిలదీసి తెలంగాణకు మద్దతు పలికారు. సుష్మా స్వరాజ్ నేతృత్వంలో గ్రామాల నుంచి పట్టణాల వరకు బిజెపి పోరాడింది. ఢిల్లీలో కూడా భారీ ఉద్యమం చేస్తే అప్పటి కాంగ్రెస్ టియర్ గ్యాస్, లాఠీచార్జ్ చేసింది. చిన్న రాష్ట్రాలు వస్తే అభివృద్ధి జరుగుతుందని నమ్మిన పార్టీ బిజెపి. అందుకే తెలంగాణ ఉద్యమానికి మద్దతు పలికింది. కాంగ్రెస్ అప్పట్లో తెలంగాణ ఉద్యమం విషయంలో రెండు నాల్కల ధోరణితో వ్యవహరించింది. ఒక వైపు బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి.. మరోవైపు కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ బిల్లును ఆపేందుకు పార్లమెంటులో మిర్చి పౌడర్ చల్లుతూ.. పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. తెలంగాణను తీసుకొచ్చింది కాంగ్రెస్ కానే కాదు.. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి తెచ్చుకున్నారు.

మోదీ నేతృత్వంలో 12 సంవత్సరాల్లో తెలంగాణ కోసం రూ.13 లక్షల కోట్ల నిధులను అందించింది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పి.. బంగారు కుటుంబాన్ని పెంచిపోషించారు. తీవ్ర అవినీతి, అహంకారంతో కుటుంబ సభ్యులందరికీ దోచిపెట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక కూడా తెలంగాణలో ఎలాంటి మార్పు లేదు. అదే విధంగా అవినీతి, అక్రమాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ కు అడ్డాగా మార్చారు. తెలంగాణ నుంచి వందల కోట్లను రేవంత్ రెడ్డి తీసుకెళ్లి.. కాంగ్రెస్ అధిష్టానానికి ముట్టజెప్పున్నారు. కాంగ్రెస్ తెలంగాణను లూటీ చేస్తోంది. ఒకప్పుడు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్, కాంగ్రెస్ దివాళా దిశగా తీసుకెళ్లారు." అని అన్నారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# రాష్ట్ర కార్యాలయంలో
# ఘనంగా అవతరణ దినోత్సవ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతంరావు, వేముల అశోక్, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ, భారతదేశానికి 1947లో స్వాతంత్రం వచ్చినా, తెలంగాణకు నిజమైన స్వేచ్ఛ 2014 జూన్ 2వ తేదీనే లభించిందని స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో ఎందరో తామే తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ 1947 నుండి 2014 వరకు తెలంగాణ కోసం నిరంతరం కొట్లాడింది, పార్లమెంట్‌లో ఇచ్చింది, ఇప్పుడు అభివృద్ధి చేస్తోంది కూడా బిజెపియేనని సగర్వంగా ప్రకటించారు. తెలంగాణకు మొదటి బలిదేవుడు నెహ్రూ అని, రజాకార్ల అరాచకాల్లో తెలంగాణ నలుగుతున్నా నెహ్రూ పట్టించుకోలేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ 'ఆపరేషన్ పోలో' ద్వారానే సెప్టెంబర్ 17న తెలంగాణకు విమోచనం కలిగిందని వివరించారు. ఆ తర్వాత కూడా నెహ్రూ బలవంతంగా తెలంగాణను ఆంధ్రలో కలిపారని, 1969 తొలిదశ ఉద్యమంలో 369 మంది యువకులను కాంగ్రెస్ తూటాలకు బలి తీసుకుందని, అందుకు రెండో బలిదేవత ఇందిరాగాంధీ అని దుయ్యబట్టారు. 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చినా తెలంగాణ ఇవ్వకుండా 1000 మందికి పైగా యువతను బలితీసుకున్న మరో బలిదేవత



సోనియా గాంధీ అని ఆరోపించారు. కానీ బిజెపి ఎన్నడూ వెనకడుగు వేయకుండా, 'ఒక్క ఓటు – రెండు రాష్ట్రాలు' అనే తీర్మానంకి కట్టుబడి ఉందన్నారు. త్యాగాలతో సిద్ధించిన తెలంగాణలో కొన్ని కుటుంబాలు లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకుని ఫామ్‌హౌస్‌లలో ఎంజాయ్ చేస్తుంటే, ఉద్యమకారులు మరియు అమరవీరుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ ఒక 'వీక్లీ వేజ్ గవర్నమెంట్'లా మారిందని, ప్రతి వారం ఢిల్లీకి మూటలు పంపితే తప్ప ముఖ్యమంత్రి పదవి కొనసాగని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు.

### కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కలెక్షన్, కమీషన్: బండి సంజయ్

6 గ్యారంటీలు, వడ్ల కొనుగోలు అంశంపై ప్రజలను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విభేధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. కాళేశ్వరం విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరించిందనే విషయాన్ని మర్చిపోయారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్నారు. తెలంగాణ బాగుపడాలంటే కేంద్ర నిధులు అవసరమన్నారు. రాష్ట్రంలో ట్రిపుల్ సీ సినిమా

కనిపిస్తోందని, కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కలెక్షన్, కమీషన్ అని ఎద్దేవా చేశారు.

"తెలంగాణ కోసం అమరవీరులైన వారిని స్మరించుకునే సమయం. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామే తప్ప తెలంగాణ ఆశయాలు, లక్ష్యాలను మాత్రం చేరుకోలేక పోయాం. సమైక్య రాష్ట్రంలో, ఇప్పుడు ఆర్థిక పరిస్థితి ఏ విధంగా దిగజారిందో కళ్ల ముందు కన్పిస్తోంది. బీఆర్ఎస్ పాలన ప్రజలు పెనం మీద ఉంటే... కాంగ్రెస్ పాలనలో పొయ్యిలో పడ్డట్లయింది. కుక్కల చింపిన విస్తరిలా తెలంగాణ మారింది. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం బాగుపడింది. లక్షల కోట్ల రూపాయలు సాధించుకున్నారు. 1400 మందిని బలి తీసుకుంటే తప్ప కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణ ఇస్తారా? మేమే బిల్లు పెట్టి ఇవ్వాలా? అని సుష్మాస్వరాజ్ నిలదీస్తే తప్ప కాంగ్రెస్ తెలంగాణను ఏర్పాటు చేయలేకపోయింది. తెలంగాణ ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించింది బిజెపియే. తెలంగాణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సమయంలో కేసీఆర్ కనీసం సభకు కూడా రాలేదు. తెలంగాణపై జరిగిన చర్చలో కూడా పాల్గొనలేదు. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ప్రభుత్వం దోచుకుంది.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. కానీ కేంద్రం ఇస్తున్న నిధులను కూడా వాడుకోలేని దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది. అడ్డగోలుగా అవినీతికి పాల్పడుతూ కేంద్ర నిధులను దుర్వినియోగం చేస్తోంది. మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు. భూసేకరణ చేయడం లేదు. ఇదేందని ప్రశ్నిస్తే... కేంద్రంపై ఎదురుదాడి చేస్తూ బురద చల్లడమే పనిగా పెట్టుకున్నారు. ప్రధానిని కలుస్తారు. కేంద్ర మంత్రులను కలుస్తారు. బయటకొచ్చి ప్రధాని, కేంద్ర మంత్రులను దూషిస్తారు. ఇట్లయితే నిధులు ఎట్లా వస్తాయో ఆలోచించాలి. ఇచ్చిన హామీలను విస్మరించుకుండా చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదే." అని అన్నారు.

### కాంగ్రెస్ కబంధ హస్తాల్లో తెలంగాణ: ఏలేటి

బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వస్తే నిజాం, రజాకార్ల క్రూర పాలన వల్ల తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న విమోచనం కలిగిందన్నారు. ఆనాడు సంఘ్ పరివార్, సాయుధ పోరాట యోధులు ప్రజల వెంట నిలిచి స్వేచ్ఛను సాధిస్తే, ఆ తర్వాత నెహ్రూ కుతంత్రాల వల్ల తెలంగాణ మళ్లీ ఆంధ్ర పాలకుల చేతిలో చిక్కి శోషణకు గురైందన్నారు. ఎందరో యువకుల బలిదానాలతో మలిదశ ఉద్యమంలో సాధించుకున్న తెలంగాణలో నేడు ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం దోపిడీ మాత్రమే జరిగిందని, మార్పు వస్తుందని కాంగ్రెస్‌ను నమ్మితే తెలంగాణ ప్రజలు మళ్లీ కబంధ హస్తాల్లో చిక్కుకున్నారని విమర్శించారు. ఏ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఉద్యమించామో అవి నేటికీ నెరవేరక నిరుద్యోగ యువత తల్లడిల్లుతోందన్నారు. తెలంగాణ ప్రజలు కలలు గన్న నిజమైన స్వేచ్ఛ, సామాజిక తెలంగాణ కేవలం భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమవుతుందని నొక్కి చెప్పారు. రాబోయే 2028 లేదా 2029 లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయమని, ఆ తర్వాతే యువతకు ఉద్యోగాలు, రైతులకు నీరు అందుతాయని స్పష్టం చేశారు. రాబోయే ప్రజాస్వామ్య యుద్ధంలో కార్యకర్తలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్యాయం: దత్తాత్రేయ

హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, 2005లో బిజెపి జాతీయ అధ్యక్షుడిగా ఉన్న రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో తెలంగాణకు అనుకూలంగా జాతీయ కార్యవర్గంలో తీర్మానం చేసిన మొట్టమొదటి రాజకీయ పార్టీ బిజెపియేనని గుర్తుచేశారు. నీళ్లు, నియామకాల ప్రాతిపదికన తెలంగాణ వస్తే, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో భారీ అవినీతికి పాల్పడిందని విమర్శిస్తూనే, ఇప్పటివరకు ఆ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కఠిన చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గోదావరి నది నుండి 2000 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తున్నా ప్రాజెక్టుల రిపేర్లు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

**–జనసందేశ్ ప్రతినిధి**

# దారితప్పిన తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులు

● ప్రవీణ్

అధికారంలోకి వస్తే సర్పంచులు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తామని ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇస్తూ వచ్చారు. తీరా గెలిచాక ఆ విషయయమే మరిచిపోయారు. సర్పంచులు పదవీ బాధ్యతలు చేపట్టి 5 నెలలు గడుస్తున్నా ఇంకా వారికి జీతాలు అందకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. డిసెంబర్ 22న 2025 నాడు పదవీ బాధ్యతలు స్వీకరించిన 12,762 గ్రామ పంచాయితీల సర్పంచులకు ఒక్కొక్కరికి రూ.32,500 చొప్పున రూ.41.28 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలుస్తున్నది. అలాగే అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు కూడా రెండు నెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 62వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఒకటో తేదీనే జీతాలు అని చెప్పి మొత్తానికే జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే తమ జీతాలు చెల్లించాలని బాధిత ఉద్యోగులు కోరుతున్నారు.

రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో పడుతున్నాయి. అన్ని శాఖల హెచ్‌వోడీలు ఆయా శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, దినసరి వేతనాలు పొందే అన్ని విభాగాల సిబ్బందికి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఐఎఫ్ఎంఎస్) ద్వారా వివరాలు తీసుకొని ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని ఆర్థికశాఖ నుంచి ఆదేశాలు వెలువడినా క్షేత్ర స్థాయిలో అమలుకు నోచడం లేదు. దారితప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులకు ఇవి అద్దం పడుతున్నాయి. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంచనాలను అందుకోలేకపోయింది. ఆదాయం అంచనాల కంటే తక్కువగా నమోదైంది. రెవెన్యూ మిగులుకు బదులుగా భారీస్థాయిలో లోటు ఏర్పడింది. రోజువారీ ఖర్చుల కోసం కూడా అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. గత ఏడాదికి రూ.54,009.74 కోట్ల అప్పులు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఏకంగా రూ.77,762.35 కోట్లు అప్పు తెచ్చింది. అంటే 143.98 శాతం అదనంగా అప్పులు చేసింది. బడ్జెట్‌లో రూ.2.84 లక్షల కోట్ల రాబడి వస్తుందని అంచనా వేయగా, రూ.2.6 లక్షల కోట్లు మాత్రమే సమకూరింది. ఇందులో సింహభాగం అంటే రూ.77,762 కోట్లు.. అప్పులు, ఇతర రుణ బాధ్యతల ద్వారానే రావడం గమనార్హం. బడ్జెట్‌లో రూ.2,738 కోట్ల రెవెన్యూ మిగులు ఉంటుందని ఆశించగా, చివరకు రూ.9,235 కోట్ల రెవెన్యూ లోటుతో ఏడాది ముగిసింది. ద్రవ్యలోటు రూ.77,762 కోట్లకు చేరగా, దీనిని అప్పుల ద్వారా ప్రభుత్వం సర్దుబాటు చేసింది.

ఇక ప్రాథమిక లోటు అంచనా వేసిన రూ.34,640 కోట్ల కంటే 138.80 శాతం పెరిగి రూ.48,082 కోట్లుగా నమోదైంది. ఈ విషయాన్ని 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ ఇటీవల విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. కాగ్ గణాంకాలు రాష్ట్ర ఆర్థిక క్రమశిక్షణారాహిత్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. బడ్జెట్ అంచనాలు వేరు, వాస్తవ గణాంకాలు వేరు అన్నట్టుగా ఆర్థిక పరిస్థితి తయారైంది. ఆదాయం రాక, అప్పులు ఆగక రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని ఆ నివేదిక స్పష్టం చేస్తున్నది. రాష్ట్ర రెవెన్యూ రాబడులు రూ.1.81 లక్షల కోట్లకు పరిమితమయ్యాయి. ఇది బడ్జెట్ అంచనా అయిన రూ.2.29 లక్షల కోట్ల కంటే రూ.38,000 కోట్లు తక్కువ. మరోవైపు, అప్పులు, ఇతర రుణాల రూపంలో వచ్చే మూలధన రాబడులు అంచనా వేసిన రూ.55,116 కోట్ల కంటే గణనీయంగా పెరిగి రూ.78,197 కోట్లకు చేరుకున్నాయి. ఇందులో కేవలం అప్పులే రూ.77,762 కోట్లు కావడం గమనార్హం.

పన్నుల ఆదాయంలోనూ రాష్ట్రం వెనుకబడింది. కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా రూ.21,080 కోట్లు (అంచనాల్లో 99.46%) అందినప్పటికీ, మిగిలిన మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం నిరాశపరిచింది. జీఎస్టీ, స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, అమ్మకపు పన్ను వంటి కీలక వనరుల ద్వారా వచ్చిన రాబడి ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 90 శాతం కంటే తకువగానే నమోదైంది. రాష్ట్ర పన్నుల ఆదాయం రూ.1.52 లక్షల

# చకచకా ఆదిలాబాద్ విమానాశ్రయం ప్రాజెక్టు

హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం తర్వాత తెలంగాణ లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, అతిపెద్ద జాయింట్ ఎయిర్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ ఆదిలాబాద్‌లో 1,980 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకోబోతోంది. కేంద్ర ప్రభుత్వం, రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం తమ ఆధీనంలో ఉన్న 369.45 ఎకరాల భూమితో పాటు, అదనంగా 1,550 ఎకరాలు అవసరమని రక్షణ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దానికి మించి ఏకంగా 1,580 ఎకరాలను ఇచ్చేలా స్థానిక బిజెపి ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. అంతేకాదు, జూన్ 4న ఢిల్లీలో రక్షణ శాఖ సంయక్త కార్యదర్శి మహంతిని పాయల్ శంకర్ కలిసి, ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 1,580 ఎకరాల భూకేటాయింపుల అధికారిక పత్రాన్ని స్వయంగా అందజేశారు. ఇందులో 1,500 ఎకరాలను రక్షణ శాఖకు, 80 ఎకరాలను ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI)కి కేటాయించారు.

9000 అడుగుల భారీ రన్‌వేతో నిర్మించబోయే ఈ విమానాశ్రయంలో విమానాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు అక్కడ ఉన్న 765 కేవీ (KV) హైటెన్షన్ విద్యుత్ లైన్లను మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఇందుకయ్యే రూ.310 కోట్ల భారీ



వ్యయాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ జాయింట్ ఎయిర్‌ఫీల్డ్ నిర్మాణంతో ఆదిలాబాద్ వేదికగా భారత వాయుసేన ఫ్లయింగ్ ట్రైనింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్, సివిల్ ఏవియేషన్ ఆపరేషన్స్ పూర్తిస్థాయిలో విస్తరిస్తాయి. ఇది ఆదిలాబాద్ జిల్లా రక్షణ, రవాణా రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది. స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఆదిలాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి అడుగడుగునా అండగా నిలుస్తూ, పూర్తి సహకారం అందిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీకి, అలాగే కేంద్రమంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లకు స్థానిక బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.■

---

కోట్లుగా నమోదైంది. ఇందులో జీఎస్టీ ద్వారా రూ.52,375 కోట్లు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.15,251 కోట్లు, ఎక్సైజ్‌శాఖ ద్వారా రూ. 23,359 కోట్లు సమకూరాయి. వ్యయాల విషయానికి వస్తే, మార్చి చివరి నాటికి వడ్డీ చెల్లింపులు రూ.29,679 కోట్లకు చేరాయి. పెన్షన్ల ఖర్చు కూడా అంచనా వేసిన రూ.13,109 కోట్ల కంటే 147 శాతం పెరిగి రూ.19,371 కోట్లుగా నమోదైంది. ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల కోసం రూ.47,400 కోట్లు ఖర్చు చేశారు, ఇది అంచనా కంటే 6 శాతం ఎక్కువ. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఐదు విడతల కరువు భత్యం చెల్లించాల్సి ఉంది. మూలధన వ్యయం రూ.52,905 కోట్లకు పెరిగినప్పటికీ, తగినంత ఆదాయం పెరగకుండా చేసే అప్పులు దీర్ఘకాలంలో భారం అవుతాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ హామీలు, పబ్లిక్ అకౌంట్ అప్పులకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేదని కాగ్ నివేదికలో పేర్కొన్నారు. బడ్జెట్ వెలుపల చేసిన అప్పుల వివరాలను ప్రభుత్వం దాచిపెట్టే అవకాశం ఉన్నదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్‌లో ఆదాయాన్ని ఎక్కువగా అంచనా వేయడం, ఖర్చులను తక్కువగా చూపడం వల్ల తెలంగాణ ఆర్థిక స్థితి ప్రస్తుతం అప్పుల ఊబిలోకి వెళ్తున్నదని హెచ్చరిస్తున్నారు. ■

# 'హిట్లర్' వ్యాఖ్యలతో కాంగ్రెస్ 'ఎమర్జెన్సీ మనస్తత్వం' వెల్లడించిన రేవంత్ రెడ్డి

● కృష్ణ చైతన్య

ఆక్రమణలను అరికట్టడానికి, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడానికి ఏర్పాటు చేసిన 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ' (హైడ్రా) గురించి మాట్లాడుతూ, ఆ సంస్థను అడాల్ఫ్ హిట్లర్‌తో పోల్చడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా కాంగ్రెస్ 'ఎమర్జెన్సీ మనస్తత్వం'ను బహిర్గతం చేశారనే విమర్శలు చెలరేగుతున్నాయి. ప్రపంచ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంతగా ముద్రపడిన అడాల్ఫ్ హిట్లర్ తనకు ఆదర్శమని, ఆయన కోర్ టీమ్ పేరు మీదుగానే హైడ్రా ఏర్పాటు చేశానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగంగా చెప్పుకొచ్చారు. తనకు తాను హిట్లర్‌గా ప్రొజెక్ట్ చేసుకోవడానికి విఫలయత్నం చేసిన రేవంత్ చివరకు జాతీయ మీడియా ఎదుట నవ్వులపాలయ్యారు.

జాతీయ దినపత్రిక 'ది హిందూ' జూన్ 6న బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి తెలంగాణలో హైడ్రా ఏర్పాటుపై యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో తాను హైడ్రాను తీసుకొచ్చినట్టు చెప్పారు. "హైడ్రా అనేది హిట్లర్ ఫేవరేట్ పదం. హైడ్రా అంటే ఎవరినైనా అంతం చేయొచ్చని అర్థం. హిట్లర్‌కు ఉన్న కోర్ టీమ్ పేరు హైడ్రా. ఆ టీమ్ ఎవరినైనా అంతం చేయగలదు. కాబట్టి, నేను హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకొని ఈ వ్యవస్థకు హైడ్రా అని పేరు పెట్టాం" అంటూ హిట్లర్ చరిత్రను తనకు ఇష్టం వచ్చినట్లు వక్రీకరిస్తూ నవ్వులపాలయ్యారు. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాలనే ఉద్దేశంతోనే ఈ నియంతృత్వ కోణాన్ని సీఎం ప్రస్తావించినప్పటికీ, ఆయన చెప్పిన చరిత్ర పూర్తిగా తప్పని తేలిపోవడంతో నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

హిట్లర్ కోర్ టీమ్ పేరు హైడ్రా అంటూ చేసిన రేవంత్ వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని చరిత్ర చూస్తే తెలుస్తుంది. అసలు హిట్లర్ కు అటువంటి కోర్ టీం అంటూ లేదని చెబుతున్నారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, కనీస చరిత్ర తెలియకుండా హాలీవుడ్ కల్పిత కథలను నిజమని చెప్పే ప్రయత్నం చేయడం విస్మయం కలిగిస్తుంది. అసలు చరిత్రలో హిట్లర్‌కు 'హైడ్రా' అనే కోర్ టీమ్ లేదు. అది ఆయనకు ఇష్టమైన పదమూ కాదు. 'మార్వెల్ కామిక్స్', 'కెప్టెన్ అమెరికా' సినిమాల్లో సృష్టించిన ఒక కల్పిత ఉగ్రవాద విలన్ ఆర్గనైజేషన్ పేరు 'హైడ్రా'. ఆ ఫిక్షనల్ స్టోరీలో దీనిని నాజీలకు అనుసంధానించి చూపించారు. ఆ సినిమా కథను నిజమైన చరిత్ర అనుకొని సీఎం రేవంత్‌రెడ్డి భ్రమపడ్డారంటూ నెటిజన్లు ఎద్దేవా చేస్తున్నారు. గ్రీకు పురాణాల ప్రకారం హైడ్రా అనేది చెడుకు సంకేతం. రాక్షసుల పెంపుడు జంతువు పేరు 'హైడ్రా'. దానికి పలు తలలు ఉంటాయి. ఒక్క తలను నరికేస్తే, రెట్టింపు తలలు కొత్తగా పుట్టుకొస్తాయి. 'ఎంతకీ పరిష్కారం కాని సమస్య'కు సంకేతంగా హైడ్రాను సూచిస్తారు. అటువంటి హైడ్రా పేరుతో బుల్డోజర్ రాజకీయాలు చేస్తున్నానంటూ రేవంత్ గొప్పగా చెప్పుకోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి

ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ (బిజెపి) తీవ్రంగా స్పందించింది. ఆయన ఒక నిరంకుశ వ్యక్తిని కీర్తిస్తున్నారని, అప్రజాస్వామిక మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించింది. ఈ వ్యాఖ్యలు ఆందోళనకరమైన రాజకీయ వైఖరిని ప్రతిబింబిస్తున్నాయని చెబుతూ, బిజెపి అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ముఖ్యమంత్రిపై కాంగ్రెస్ నాయకత్వం చర్య తీసుకుంటుందా? అని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు "హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వాన్ని" ప్రతిబింబిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిరంకుశ రాజకీయాల చరిత్రతో వీటిని ముడిపెట్టారు. "రేవంత్ రెడ్డి నుండి షాకింగ్ వార్త. కాంగ్రెస్ ప్రమాదకరమైన హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వం మరోసారి బట్టబయలైంది. హైడ్రాను సృష్టించడానికి హిట్లర్ తనకు స్ఫూర్తినిచ్చాడని రేవంత్ రెడ్డి ఇప్పుడు బహిరంగంగా గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇది కాంగ్రెస్ తానాషాహీ మనస్తత్వం. ఇందిరా హయాంలోని ఎమర్జెన్సీ నుండి జర్నలిస్టులు, విద్యార్థులపై రేవంత్ అణచివేత వరకు," అని

ఆయన మండిపడ్డారు.

ప్రాంతీయ ప్రాతినిధ్యం, పన్నుల విధానంపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల వైపు దృష్టి మళ్లడంతో వివాదం మరింత తీవ్రమైంది. అదే కార్యక్రమంలో, రాజకీయ అధికారం, వనరులు ఒకేచోట కేంద్రీకృతం కావడంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థకు దక్షిణ రాష్ట్రాలు గణనీయంగా దోహదపడుతున్నాయని, వాటికి మరింత గుర్తింపు లభించాలని ఆయన వాదించారు. ఆయన వ్యాఖ్యలను ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య విభజన సృష్టించే ప్రయత్నంగా బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ నాయకుడు విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని పూనావాలా ఆరోపించారు. జాతీయ సంస్థలపై ఏ ఒక్క ప్రాంతానికీ ఆధిపత్యం లేదన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. "హిట్లర్ ప్రేమ్ తర్వాత ఇప్పుడు రేవంత్ రెడ్డి జిన్నా ధోరణులను ప్రదర్శిస్తున్నారు. భారతదేశాన్ని విభజించాలని కోరుకుంటున్నారు! రాష్ట్రపతి ఉత్తర భారతదేశానికి చెందినవారని, ప్రధానమంత్రి ఉత్తర భారతదేశానికి చెందినవారని అంటున్నారు" అంటూ ధ్వజమెత్తారు.

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఎమర్జెన్సీని ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ "ఎల్లప్పుడూ దేశ ప్రజల గొంతు నొక్కిందని" ఆరోపించారు. "కాంగ్రెస్ ప్రమాదకరమైన హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వం మరోసారి బట్టబయలైంది. రేవంత్ రెడ్డి ఇప్పుడు హిట్లర్ స్ఫూర్తితో హైడ్రాను ఏర్పాటు చేశానని బహిరంగంగా గొప్పలు చెప్పుకుంటున్నారు. తన నాయకుడు రాహుల్ గాంధీ వాడిన భాషనే అనుకరిస్తూ, హైదరాబాద్‌లోని తన కూల్చివేతలను ఇరాన్, ఇజ్రాయెల్ వంటి యుద్ధ పీడిత దేశాల్లోని కూల్చివేతలతో పోలుస్తున్నారు." అని పేర్కొన్నారు. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఆక్రమణల కూల్చివేతలో హైడ్రా పాత్ర వివాదాస్పదంగా ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ఆ సదస్సులో దాని పనితీరును సమర్థించారు. పైగా, అది చెరువులను, ప్రభుత్వ భూములను కాపాడుతోందని, ఇదే నమూనాను ఇతర నగరాల్లోనూ అనుసరించాలని ఆయన సూచించారు. పర్యావరణ సవాళ్లు, వరదలు, ఆక్రమణలను ఎదుర్కోవడానికి హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ వంటి ప్రధాన నగరాలకు ప్రత్యేక పరిష్కారాలు అవసరమని ఆయన చెప్పుకొచ్చారు.

ఈ ఏడాది ప్రారంభంలో తెలంగాణ హైకోర్టు హైడ్రా పనితీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. దాని ఇటీవలి కూల్చివేత కార్యకలాపాలను "యుద్ధం లాంటి పరిస్థితి"తో పోల్చుతూ, దానిని "సహించలేమని" పేర్కొంది. ఏప్రిల్‌లో హైకోర్టు సదరు ఆస్తిపై యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశిస్తూ, హైడ్రా భవిష్యత్ కార్యకలాపాలను పరిమితం చేస్తూ కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. 98 ఏళ్ల పిటిషనర్ ఎం.ఎ. షరీఫ్‌కు చెందిన వ్యవసాయ భూమిలో హైడ్రా వందేళ్ల నాటి కట్టడాన్ని కూల్చివేసిన కేసులో ఈ చర్య తీసుకుంది. గతంలో హైడ్రా కూల్చివేతలపై విమర్శలు వచ్చినప్పుడు 'భగవద్గీత స్ఫూర్తితోనే హైడ్రాను తీసుకొచ్చాం, దుష్టశిక్షణ-శిష్టరక్షణే మా లక్ష్యం' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడం గమనార్హం. తాజాగా ఇప్పుడు 'హిట్లర్ నాకు స్ఫూర్తి. అందుకే హైడ్రా పేరు పెట్టాం' అంటున్నారు. అసలు హైడ్రాకు స్ఫూర్తి భగవద్గీతా? లేక హిట్లరా? అంటూ నెటిజన్లు నిలదీస్తున్నారు. చెరువుల పరిరక్షణ కోసం ఉద్దేశించిన ఒక ప్రభుత్వ వ్యవస్థకు శాసనబద్ధమైన అధికారాలు, నిబంధనలు కాకుండా, ఒక వైపు హిట్లర్ లాంటి క్రూర నియంతను ఆదర్శంగా చెప్పడం, మరోవైపు సినిమా కథలను నిజం అనుకుని మాట్లాడటం సీఎం రేవంత్ బాధ్యతారాహిత్యాన్ని మాత్రమే వెల్లడిస్తుంది.■



జూన్ 7న బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ

# కఠోర శ్రమతోనే వికసిత్ భారత్ సాధ్యం

## స్వామి వివేకానంద పిలుపు స్ఫూర్తితో యువత శ్రమించాల్సిన అమృతకాలం ఇది


సి పి రాధాకృష్ణన్

భారత ఉపరాష్ట్రపతి




నేను తిరుప్పూర్‌లో చదువుకునే రోజుల్లో మన దేశం గురించి ఎన్నో కలలు కనేవాడిని. భారత్ తన పూర్వ వైభవాన్ని ఎప్పుడు తిరిగి పొందుతుంది, ప్రపంచ వేదికపై ఒక శక్తిమంతమైన దేశంగా ఎప్పుడు ఎదుగుతుంది, మన పేద, వెనుకబడిన సోదర సోదరీమణులకు గౌరవప్రదమైన జీవితం ఎప్పుడు లభిస్తుంది అనే ప్రశ్నలు నాలో నిరంతరం తలెత్తేవి. నా టీనేజ్ రోజుల్లో నాలో మెదిలిన ఆ ఆలోచనలు ఇప్పుడు నిజమవ్వడం చూస్తుంటే నాకు ఎంతో సంతోషంగా ఉంది. "మేల్కొనండి, ప్రగతి పథంలో పయనించండి, గమ్యం చేరేవరకు విశ్రమించకండి" అంటూ తమిళనాడు గడ్డపైనుంచి స్వామి వివేకానంద ఇచ్చిన పిలుపు దేశభక్తిని, నిబద్ధతను పెంపొందించడానికి ఎంతో శక్తినిస్తుందని నేను తరచూ గుర్తుచేసుకుంటూ ఉంటాను. గత దశాబ్ద కాలంగా మన దేశం అపారమైన ఉత్సాహంతో, దృఢసంకల్పంతో ముందుకు సాగడం నన్ను ఎంతగానో అలరిస్తోంది. "దృఢసంకల్పంతో పనిచేసేవారు తాము అనుకున్నది కచ్చితంగా సాధిస్తారు," అన్న తిరువళ్ళువర్ సూక్తి ఎంత నిజమో ఇప్పుడు మనం కళ్లారా చూస్తున్నాం.

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం, అనిశ్చితి నెలకొన్న ప్రస్తుత తరుణంలో కూడా భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలంగా వృద్ధి చెందుతోంది. ఈ కాలాన్ని నిరంతర అభివృద్ధి యుగంగా మార్చాలనే ప్రభుత్వం, ప్రజల సంకల్పమే ఈ పురోగతికి ప్రధాన కారణం. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే, మన ఆర్థిక వృద్ధి అందరినీ కలుపుకొని సాగుతోంది. గత 12 ఏళ్లలో దాదాపు 25 కోట్ల మంది భారతీయులు తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారు. ఇప్పటివరకు ఇల్లే లేని పేదల కోసం సుమారు 4 కోట్ల శాశ్వత గృహాలను నిర్మించడం జరిగింది. 12 కోట్లకు పైగా ప్రజలకు



పైపుల ద్వారా తాగునీటి కనెక్షన్లు అందించాం. బహిరంగ మలవిసర్జన లేని దేశంగా మారాలని మనం ఆశించగా, కేవలం 60 నెలల వ్యవధిలోనే 60 కోట్ల మంది ప్రజలకు ఆ సౌకర్యాన్ని కల్పించాం. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద ప్రతి సంవత్సరం 80 కోట్ల మందికి 5 కిలోల చొప్పున ఉచిత ఆహార ధాన్యాలను అందిస్తున్నాం.

గ్రామాల్లో వైద్య సదుపాయాలు అందక ప్రజలు పడే బాధలను నేను చిన్నప్పటి నుంచి చూశాను. అయితే నేడు అందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ప్రస్తుతం 44 కోట్లకు పైగా ప్రజలకు 5 లక్షల రూపాయల ఆరోగ్య బీమా రక్షణ ఉంది. గత ఏడాది కాలంలోనే ఈ పథకం కింద 2.5 కోట్ల మంది ఉచిత వైద్య చికిత్స పొందారు. మన రైతులు 2025లో 35.7 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసి, ప్రపంచంలోనే భారత్‌ను రెండో అతిపెద్ద ఆహార ఉత్పత్తిదారుగా నిలిపారు. అలాగే రెండో అతిపెద్ద వరి ఉత్పత్తి దేశంగా కూడా భారత్ అవతరించింది. పీఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటివరకు 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేయడం జరిగింది. దేశ అభివృద్ధిలో మన నారీ శక్తి సంపూర్ణంగా భాగస్వాములు కావడానికి ఇప్పుడు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. మూడు కోట్లకు పైగా మహిళలు లక్షాధికారులు (లఖ్‌పతీ దీదీలు), నమో డ్రోన్ దీదీలుగా మారారు. వ్యవసాయం, విద్య, వైద్యం, సైన్స్ లేదా అంతరిక్ష సాంకేతికత ఇలా ప్రతి రంగంలోనూ మహిళలు ముందంజలో ఉన్నారు. సాయుధ దళాలలో మహిళలకు శాశ్వత కమిషన్ (కీలక బాధ్యతలు కలిగిన హోదా) లభిస్తోంది, వారు పోరాట పాత్రల్లో కూడా పాల్గొంటున్నారు.

నారీ శక్తి వందన్ అధినియమ్ పార్లమెంట్, రాష్ట్ర

శాసనసభలలో వారి ప్రాతినిధ్యాన్ని మరింత పెంచనుంది. స్టార్టప్‌ల వైపు నవతరం ఎంతో ఉత్సాహంతో అడుగులు వేస్తుంటే, "రండి, రండి, మీరు అనుకున్నది సాధించండి; దేశమంతా ఐక్యంగా ఎదిగి వర్ధిల్లనివ్వండి; రండి, ఒక గొప్ప కార్యాన్ని సాధించండి" అన్న సుబ్రహ్మణ్య భారతి మాటలు మనకు గుర్తుకు వస్తాయి. యువత కోసం 7 కొత్త ఐఐటీలు ఏర్పాటయ్యాయి. ఐఐఎంల సంఖ్య 13 నుంచి 21కి పెరిగింది. 'ఎయిమ్స్ ' ఆస్పత్రుల సంఖ్య 7 నుండి మూడు రెట్లు పెరిగి 23కి చేరగా, వైద్య కళాశాలలు 387 నుంచి రెట్టింపై 823కి పెరిగాయి. వైద్య విద్యార్థుల సీట్ల సంఖ్య కూడా 51,348 నుండి 1,29,603కి పెరిగింది. మౌలిక సదుపాయాల కల్పనలోనూ మనం ప్రపంచ స్థాయి ప్రమాణాల వైపు దూసుకెళ్తున్నాం. రైల్వే నెట్‌వర్క్ దాదాపు 99 శాతం విద్యుదీకరణ పూర్తి చేసుకుంది. దేశవ్యాప్తంగా 164 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సరికొత్త విప్లవాన్ని తీసుకువచ్చాయి. విమానాశ్రయాల సంఖ్య 74 నుండి 163కి రెట్టింపు కాగా, ఉడాన్ పథకం ద్వారా సామాన్యుడికి కూడా విమాన ప్రయాణం అందుబాటులోకి వచ్చింది.

తమిళనాడుకు 2014లో దాదాపు 880 కోట్ల రూపాయలుగా ఉన్న రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2026–27 నాటికి రూ.7,600 కోట్లకు పెరిగాయి. రామేశ్వరం, పంబన్ మధ్య నిర్మించిన కొత్త పంబన్ వంతెన భారతదేశపు మొట్టమొదటి వర్టికల్ లిఫ్ట్ (నౌకలు వెళ్ళినప్పుడు వంతెనలో ఒక భాగాన్ని పైకి లేపవచ్చు) వంతెనగా ఆధ్యాత్మిక పర్యాటకానికి, ఆర్థికాభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టిస్తోంది. ప్రపంచ స్థాయి 4–లేన్, 8–లేన్ రహదారులు, మారుమూల గ్రామాలకు సైతం రోడ్డు అనుసంధానత ఏర్పడింది. తమిళనాడులో 2014 నుండి 4,000 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారులను నిర్మించగా, ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు 7,200 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించాం. 'ప్రగతి ' (PRAGATI) వేదిక ద్వారా ప్రధానమంత్రి స్వయంగా పర్యవేక్షించడం వల్లే ఈ పరిణామాలు సాధ్యమయ్యాయి.

ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకాలు, ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఎంతగానో లబ్ధి చేకూరుస్తున్నాయి. ఒకప్పుడు దేశంలో 'చిట్టచివరి ' గ్రామాలుగా పరిగణించిన సరిహద్దు గ్రామాలు ఇప్పుడు 'వైబ్రంట్ విలేజెస్ ' కార్యక్రమం ద్వారా 'మొట్టమొదటి ' గ్రామాలుగా మారి అభివృద్ధి చెందుతున్నాయి. ప్రధానమంత్రి ఈశాన్య రాష్ట్రాలను దేశానికి 'అష్టలక్ష్ములు'గా అభివర్ణించడం సంతోషం కలిగిస్తోంది. ఇటీవల నాగాలాండ్, మిజోరాం, త్రిపుర, సిక్కిం రాష్ట్రాలను సందర్శించినప్పుడు, అక్కడ రవాణా సౌకర్యాలతో పాటు మౌలిక సదుపాయాలలో అద్భుతమైన పురోగతిని చూశాను. సైన్స్, సాంకేతికత, ఆవిష్కరణ రంగాలలో దేశం సాధించిన ప్రగతి మనల్ని గర్వపడేలా చేస్తోంది. కోవిడ్ మహమ్మారి కాలంలో భారత్ సొంతంగా వ్యాక్సిన్‌లను వేగంగా అభివృద్ధి చేసి, అందరికీ ఉచితంగా అందుబాటులోకి తెచ్చింది. అంతేకాకుండా 100కు పైగా దేశాలకు వ్యాక్సిన్‌లను సరఫరా చేసింది. చంద్రయాన్–3 విజయవంతమైన ప్రయోగం భారత్ ను అధునాతన అంతరిక్ష అన్వేషణ యుగంలోకి తీసుకెళ్లింది. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో అంతర్జాతీయ కంపెనీలు భారతదేశాన్ని తమ ప్రధాన కేంద్రంగా ఎంచుకుంటున్నాయి. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో కూడా మనం ప్రపంచంలోనే రెండో స్థానాన్ని దక్కించుకున్నాం.

దశాబ్దాలుగా మన దేశం తీవ్రవాదంతో పాటు తిరుగుబాట్లు, వామపక్ష తీవ్రవాదం సవాళ్లను ఎదుర్కొంది. దృఢమైన విధాన నిర్ణయాలు, చట్టాన్ని అమలు చేయడం ద్వారా దేశంలో శాంతి నెలకొని ఆయా ప్రాంతాలలో అభివృద్ధికి తలుపులు తెరుచుకున్నాయి. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా మార్చాలని, ప్రపంచానికి దిశానిర్దేశం చేసే స్థానానికి చేర్చాలని మనం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ కఠోర శ్రమ కాలమే అమృత కాలం. స్వాతంత్ర్య సమరయోధుల హృదయాలలో స్వేచ్ఛ కోసం ఎలాంటి తపన ఉండేదో నేటి యువత మనస్సులో దేశ అభివృద్ధి గురించిన ఆలోచన అలాగే పెరగాలి. "నా సోదరులారా, మనమందరం కష్టపడి పని చేద్దాం; ఇది నిద్రపోయే సమయం కాదు. మన భావి భారతదేశం మనం చేసే పనిపైనే ఆధారపడి ఉంటుంది," అన్న స్వామి వివేకానంద మాటలు మనకు స్ఫూర్తిని, దిశను నిర్దేశిస్తున్నాయి. మన కఠోర శ్రమతో వికసిత్ భారతాన్ని నిర్మించడానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం.■



# నితిన్ నబీన్‌తో నేపాల్ అధికార పార్టీ బృందం భేటీ

'బిజెపికి గురించి తెలుసుకోండి ' (KNOW BJP) కార్యక్రమంలో భాగంగా నేపాల్ అధికారపక్షమైన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం జూన్ 2న ఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తో సమావేశమైంది. ఈ ప్రతినిధి బృందానికి ఆర్ఎస్‌పీ ఛైర్మన్ రబీ లామిచానే నాయకత్వంవహించారు. ఈసందర్భంగా ప్రతినిధి బృందానికి ఘనస్వాగతం పలికిన నితిన్ నబిన్... భారత్, నేపాల్ దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న చారిత్రక, సుదృఢ సంబంధాలను గుర్తుచేశారు. ఉమ్మడి నాగరికత, సాంస్కృతిక బంధాలు, ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన సంబంధాలే ఈ స్నేహానికి మూలస్తంభాలని ఆయన కొనియాడారు. ఇటువంటి పరస్పర చర్చలు ప్రజాస్వామ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, బిజెపి – ఆర్ఎస్‌పీ పార్టీల మధ్య సంబంధాలను మరింత పటిష్టం చేయడానికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిజెపి ప్రస్థానం, పార్టీ నిర్మాణంపై చర్చ

సమావేశంలో నితిన్ నబీన్ బిజెపి ప్రస్థానం, సిద్ధాంతాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రజల పట్ల పార్టీకి గల అంకితభావం, నిబద్ధతలను వివరించారు. జాతీయ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ ఎలా పనిచేస్తుందో ప్రతినిధి బృందానికి తెలియజేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతరం ప్రత్యక్ష సంబంధాలను కొనసాగించడంలో బిజెపి కార్యకర్తలు పోషిస్తున్న కీలక పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ చర్చల్లో బిజెపిలో సభ్యత్వ నమోదు ప్రక్రియ, అభ్యర్థుల ఎంపిక విధానం, క్షేత్రస్థాయి కార్యకర్తలను గుర్తించి వారితో అనుసంధానమయ్యే పార్టీ యంత్రాంగం గురించి తెలుసుకోవడానికి ఆర్ఎస్‌పీ ప్రతినిధి బృందం ఆసక్తి కనబరిచింది. వారి ప్రశ్నలకు నబిన్ సమాధానమిస్తూ నిరంతరం ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే కార్యక్రమాలు, బూత్ స్థాయి భాగస్వామ్యం, ప్రజాస్వామ్య ప్రక్రియలో సామాన్య పౌరుల ప్రమేయం ద్వారానే బిజెపికి సంస్థాగత బలం నిర్మితమైందని వివరించారు.

## మోదీ ప్రభుత్వ సుపరిపాలన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో సాగుతున్న అభివృద్ధి–కేంద్రిత పరిపాలన నమూనాను నితిన్ నబిన్ ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావించారు. అభివృద్ధి, సేవ, సుపరిపాలన, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే బిజెపి ప్రజా సంబంధాల విధానంలో ప్రధానాంశాలని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో, ముఖ్యంగా ప్రజాస్వామ్య

భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో, ప్రజల అవగాహనను ప్రభావితం చేయడంలో, భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో పెరుగుతున్న 'జెన్ జీ' (యువత) పాత్ర, వారి సామర్థ్యంపై ఇరు పార్టీల నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.

ఈ ఉన్నత స్థాయి సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, పార్లమెంట్ సభ్యులు సంజయ్ జైస్వాల్, బన్సూరి స్వరాజ్, బిజెపి విదేశీ వ్యవహారాల విభాగం ఇన్‌ఛార్జ్ డాక్టర్ విజయ్ చౌతైవాలే తదితరులు నితిన్ నబీన్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం నేపాల్ ప్రతినిధి బృందం పార్టీ ప్రధాన కార్యాలయంలోని బిజెపి మీడియా సెంటర్, సెంట్రల్ లైబ్రరీలను సందర్శించింది. సమావేశం ముగిసిన తర్వాత ప్రతినిధి బృందానికి మధ్యాహ్న విందు ఏర్పాటు చేశారు. ఈ విందు కార్యక్రమంలో దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మనోజ్ తివారీ, ప్రవీణ్ ఖండేల్వాల్, బన్సూరి స్వరాజ్, హర్ష్ మల్హోత్రా, రాంవీర్ సింగ్ బిధూరి తదితరులు పాల్గొన్నారు.

### 'నో బిజెపి' (Know BJP) అంటే ఏమిటి?

బిజెపి 42వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 2022 ఏప్రిల్ 6న 'నో బిజెపి ' (బిజెపి గురించి తెలుసుకోండి) ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. విదేశీ ప్రతినిధులు, అంటే ఇతర దేశాల రాజకీయ పార్టీల ప్రతినిధులు, దౌత్యవేత్తలు, భారతదేశాన్ని సందర్శించే లేదా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న విదేశీ మిషన్ల అధిపతులతో పార్టీ జరిపే ద్వైపక్ష చర్చలే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. "ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఎదగడానికి ఎలాంటి కృషి అవసరమైంది", అలాగే ప్రభుత్వం, పార్టీ సంస్థాగత బాధ్యతలను నిర్వర్తించడంలో పార్టీ ఎలా పనిచేస్తుందనే విషయాలను అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది.




కోవిడ్–19 మహమ్మారి ముగింపు దశలో ప్రారంభమైన ఈ విదేశీ సంప్రదింపుల కార్యక్రమాన్ని విజయ్ చౌతైవాలే నేతృత్వంలోని బిజెపి విదేశీ వ్యవహారాల విభాగం (విదేశ్ విభాగ్) పర్యవేక్షిస్తోంది. విదేశీ ప్రతినిధుల నుండి వచ్చే అభ్యర్థనలు, అలాగే బిజెపి స్వయంగా పంపే ఆహ్వానాలు... ఈ రెండింటినీ ఈ విభాగం సమన్వయం చేస్తుంది. సాధారణంగా ఈ సమావేశాల్లో పార్టీ సిద్ధాంతాలు, 1951 నుంచి పార్టీ సాగించిన సంస్థాగత ప్రయాణం, రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్న తీరు, సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సాగే 'అంత్యోదయ' విధానాలపై ప్రెజెంటేషన్లు ఇస్తారు. ఈ ప్రెజెంటేషన్ల అనంతరం బిజెపి పనితీరుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీనియర్ నేతలతో ప్రశ్నలు–సమాధానాల సెషన్ ఉంటుంది.

ఈ కార్యక్రమం కింద మొదటి సమావేశం 2022 ఏప్రిల్ 6న దిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగింది. అప్పటి బిజెపి జాతీయ అధ్యక్షుడు, ప్రస్తుత కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె పి నడ్డా నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి యూరోపియన్ యూనియన్‌తో సహా 13 దేశాల మిషన్ల (రాయబార కార్యాలయాల) అధిపతులు హాజరయ్యారు. రెండో విడత సమావేశం 2022 మే 16న, మూడో విడత జూన్ 4న జరిగాయి. నడ్డా నేతృత్వంలో 2023 పొడవునా ఇటువంటి సమావేశాలు కొనసాగాయి. అయితే, అధికారికంగా 'నో బిజెపి' కార్యక్రమంలో భాగం కాకపోయినప్పటికీ, చైనా కమ్యూనిస్ట్ పార్టీ ప్రతినిధి బృందం ఈ ఏడాది ఆరంభంలో బిజెపి ప్రధాన కార్యాలయాన్ని, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. బిజెపి, సీపీసీల మధ్య పార్టీల పరస్పర సమాచార మార్పిడిని పెంపొందించుకోవడంపైనే ఈ చర్చలు ప్రధానంగా సాగినట్లు సమాచారం.

ఈ కార్యక్రమం కింద నితిన్ నబీన్ ఆధ్వర్యంలో మొదటి సమావేశం మే 26న 12 దేశాల మిషన్ల అధిపతులతో జరిగింది. ఆ తర్వాత జూన్ 2న నేపాల్‌కు చెందిన ఆర్ఎస్‌పి ప్రతినిధి బృందంతో ఆయన సమావేశమయ్యారు. ఆయన అధ్యక్షతన జరిగిన రెండో 'నో బిజెపి ' కార్యక్రమం ఇదే కావడం గమనార్హం.■

# మరెన్నో రికార్డులు సాధించనున్న మోదీ

రామ్ మాధవ్
బిజెపి నేత



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ కాలం పాటు నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిగా మరో మైలురాయిని అధిగమించారు. జూన్ 10 నాటికి ఆయన పదవిలో వరుసగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. తద్వారా తొలి సార్వత్రిక ఎన్నికల అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ నెలకొల్పిన 4,398 రోజుల రికార్డును మోదీ అధిగమించారు.

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఆయన బాధ్యతలు నిర్వహించిన 13 ఏళ్ల కాలాన్ని కూడా కలుపుకొంటే, ఒక ప్రభుత్వ అధినేతగా ఎన్నికై ఆయన 9,000 రోజులు పూర్తి చేసుకున్నట్టవుతుంది. ఈ క్రమంలో పవన్ చామ్లింగ్ (సిక్కిం), నవీన్ పట్నాయక్ (ఒడిశా) వంటి ముఖ్యమంత్రుల రికార్డులను సైతం ఆయన దాటారు. అక్టోబర్ నెల వచ్చేసరికి, మోదీ ప్రజా జీవితంలో (రాజకీయ పదవుల్లో) 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటారు. అత్యంత సుదీర్ఘ కాలం పనిచేసిన కాంగ్రెసేతర ప్రధానిగా, అలాగే వరుసగా రెండుసార్లు సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మొత్తంగా మోదీ నేతృత్వంలో బిజెపి వరుసగా ఆరు ఎన్నికల్లో విజయం సాధించింది. ఇందులో మూడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, మూడు పార్లమెంటు ఎన్నికలు ఉన్నాయి. గుజరాత్‌లో అత్యంత సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత కూడా మోదీదే. అయితే, ఈ గణాంకాలు ఈ కథనంలో ఒక కోణం మాత్రమే. మోదీ రాజకీయ ఎదుగుదలకు, ఆయన కంటే ముందున్న నేతల ఎదుగుదలకు మధ్య ఎన్నో గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నాయి. నెహ్రూతో పోలిక ఇక్కడ అనివార్యం. ఎందుకంటే స్వతంత్ర భారత చరిత్రలో నెహ్రూ మాత్రమే మోదీ తరహాలో అత్యంత శక్తిమంతమైన నాయకుడిగా రాణించారు. నెహ్రూ రాజకీయ ఎదుగుదలకు ప్రధాన కారణం స్వాతంత్ర్యోద్యమంలో ఆయన భాగస్వామ్యం, మహాత్మా గాంధీ మద్దతు. 1946లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఆపద్ధర్మ ప్రధానిగా నెహ్రూ ఎంపిక వెనుక జరిగిన వివాదం అందరికీ తెలిసిందే. 15 ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీలలో 12 కమిటీలు సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును ప్రతిపాదించాయి. నెహ్రూ పేరును ఏ ఒక్క కమిటీ కూడా ప్రతిపాదించలేదు. అయినప్పటికీ, రాజేంద్ర ప్రసాద్ మాటల్లో చెప్పాలంటే, గాంధీ మాత్రం 'ఆకర్షణీయమైన నెహ్రూ' వైపే మొగ్గు చూపారు.

మరింత ముఖ్యమైన విషయమేమిటంటే, స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం కోసం జాతీయవాదులందరూ ఒకచోటకు చేరిన ఒక ఉమ్మడి వేదిక. అందుకే, 'హరిజన్' పత్రికలో ప్రచురితమైన తన 'చివరి అభీష్టం' లో గాంధీ స్పష్టంగా పేర్కొన్నారు: "పార్లమెంటరీ యంత్రాంగంగా కాంగ్రెస్ తన పాత్రను ముగించేసింది", కాబట్టి "ప్రస్తుత కాంగ్రెస్ సంస్థను రద్దు చేయాల"ని ఆయన సిఫార్సు చేశారు. కానీ దానికి భిన్నంగా, నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ తొలి సార్వత్రిక ఎన్నికల్లో "స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ"గా ప్రజల్లోకి వెళ్లి భారీగా ఓట్లను రాబట్టుకుంది. ఆ గుర్తింపు కారణంగా స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాల్లో కాంగ్రెస్‌కు అనైతికమైన, మితిమీరిన ఎన్నికల లబ్ధి చేకూరి అసమాన పోటీకి దారితీసింది.

ప్రతి ప్రధానిలాగే నెహ్రూ ఖాతాలోనూ కొన్ని విజయాలు ఉన్నాయి. భారతదేశ తొలి నాళ్ల పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన, వ్యవస్థల నిర్మాణానికి ఆయన అభిమానులు నెహ్రూను శ్లాఘిస్తారు. అయితే ఆయనకు ఉన్న 'సోషలిస్టు తరహా సమాజం' అనే వ్యామోహం దేశానికి మేలు కంటే కీడే ఎక్కువ చేసిందని విమర్శకులు వాదిస్తారు. 1955 నుండి 1965 మధ్య కాలంలో భారతదేశంలో పేదరిక రేటు 52.66 శాతం నుండి 58.60 శాతానికి పెరిగింది. పేద ప్రజల సంఖ్య 1951–55లో 19.87 కోట్లు ఉండగా, అది 1966–70 నాటికి 30.17 కోట్లకు చేరుకుంది. నెహ్రూ హయాంలో జీప్ కుంభకోణం (1948), ముంద్రా కుంభకోణం (1957–58), ధర్మ తేజ షిప్పింగ్ రుణం కుంభకోణం (1960) వంటి అవినీతి ఆరోపణలు చోటుచేసుకున్నాయి. ఆయనను

విదేశాంగ విధాన నిపుణుడిగా పరిగణించినప్పటికీ, ఆయన హయాంలోనే అలీన విధానం తన లక్ష్యాలను సాధించడంలో విఫలమైంది, చైనా చేతిలో భారతదేశం అవమానకరమైన పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. దీనికి భిన్నంగా, గాంధీ వంటి ఎలాంటి రాజకీయ గాడ్ ఫాదర్ లేకుండా మోదీ రాజకీయ ప్రస్థానం సాగింది. ఆయన అత్యంత సాధారణ నేపథ్యం నుంచి వచ్చి, హిందూ సాంస్కృతిక-జాతీయవాద ఉద్యమ సిద్ధాంతాలకు కట్టుబడిన కార్యకర్తగా ఎదిగారు. ప్రజా జీవితంలో తన 25 ఏళ్ల కాలంలో మోదీ అవినీతి రహిత పాలనను అందించారు. కేవలం అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించి 'వికాస్ పురుష్ 'గా గుర్తింపు పొందారు. ఆర్థిక వ్యవస్థ, విదేశాంగ విధానాల నిర్వహణలో నెహ్రూ, ఇతరులకంటే మోదీ మరింత విజయవంతమయ్యారని రుజువైంది. గత దశాబ్ద కాలంలో దేశ జీడీపీ రెట్టింపు అయింది. సంపూర్ణ పేదరికం దాదాపుగా నిర్మూలన జరిగింది. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారు. విదేశాంగ విధానంలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, బహుళ-అలీన విధానాలను సమర్థంగా అమలు చేయడం ద్వారా నేటి బహుళ-ధృవ ప్రపంచ వ్యవస్థలో భారతదేశం ఒక కీలకమైన శక్తిగా అవతరించింది.

భారతదేశ చరిత్రలో అత్యంత సమర్థుడైన, విజయవంతమైన ప్రధాన మంత్రిగా మోదీ నిస్సందేహంగా గుర్తుండిపోతారు. ఆయన ప్రస్తుతం తన మూడో విడత పదవీకాలం మధ్యలో ఉన్నారు. అయినప్పటికీ దేశ రాజకీయ రంగంపై ఆయన ఆధిపత్యం అప్రతిహతంగా కొనసాగుతోంది. రాబోయే మరెన్నో సంవత్సరాల పాటు ఆయన భారతదేశాన్ని నడిపించనుండటంతో, భవిష్యత్తులో మరిన్ని రికార్డులను బద్దలు కొట్టడం ఖాయం. కానీ కేవలం సంఖ్యలు మాత్రమే ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టడం లేదు. ఆయన అందిస్తున్న పాలనా నాణ్యత, సైద్ధాంతిక దార్శనికత, సమర్థమైన అభివృద్ధి ఎజెండాయే ఆయనను భారత రాజకీయాల్లో ఉజ్వల తారగా మార్చాయి. ■



మే 28న మోయినాబాద్‌లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు




మే 29న సూర్యాపేటలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



మే 30న కరీంనగర్ లో నిర్వహించిన కరీంనగర్ జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు




కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ జూన్ 9న హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ వద్ద బీజేవైఎం ధర్నా, చిత్రంలో మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుందే గణేశ్, తదితరులు

# మార్పు తీసుకురావాలన్న సంకల్పం గొప్ప బలం

## మే 31న ప్రసారమైన 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

కేరళలోని ఆలువాలో సాజి వలాశేరిల్ ఒక స్విమ్మింగ్ క్లబ్బును నడుపుతున్నారు. ఇప్పటివరకు ఇక్కడ 15,000 మందికి పైగా ఈత నేర్చుకున్నారు. సాజి దివ్యాంగ పిల్లలకు కూడా ఈత నేర్పించారు. ఈ ప్రయత్నం వెనుక తీవ్రమైన వేదన ఉంది. కొన్ని సంవత్సరాల కిందట ఒక పడవ ప్రమాదంలో చాలా మంది విద్యార్థులు మరణించారు. ఆ సంఘటన సాజిని తీవ్రంగా కలచివేసింది. పిల్లలకు ఈత వచ్చి ఉంటే ఎన్నో ప్రాణాలను కాపాడి ఉండేవాళ్ళమని ఆయన భావించారు. ఆ ఆలోచనతో ఆయన ఈ కృషి ప్రారంభించారు. సాజి వలాశేరిల్ జీవితం మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది. సేవకు గొప్ప వనరులు అవసరం లేదు. కావాల్సింది మంచి సంకల్పం, నిరంతర కృషి. వీటితో వేలాది మంది జీవితాలను మార్చవచ్చు. ఇటీవల నాకు నెదర్లాండ్స్‌ను సందర్శించే అవకాశం లభించింది. నెదర్లాండ్స్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో చోళుల కాలం నాటి పురాతన రాగి ఫలకాలను భారతదేశానికి తిరిగి అప్పగించారు. ఆ కార్యక్రమానికి నెదర్లాండ్స్ ప్రధానమంత్రి కూడా హాజరయ్యారు. ఈ రాగి ఫలకాల గురించి ప్రజల్లో చాలా ఆసక్తి ఉంది. అక్కడ 21 పెద్ద, మూడు చిన్న రాగి ఫలకాలు ఉన్నాయి. ఇవి ప్రధానంగా మొదటి రాజేంద్ర చోళ మహారాజు తన తండ్రి అయిన రాజరాజ చోళ మహారాజు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి సంబంధించినవి. ఆనైమంగళం గ్రామాన్ని ఒక బౌద్ధ మఠానికి దానం చేసినట్టు అవి పేర్కొంటున్నాయి. ఈ రాగి ఫలకాలు చోళ రాజవంశం విజయాలను కూడా వివరిస్తాయి. అవి చోళ సామ్రాజ్యం బలమైన సముద్ర శక్తిని వెల్లడిస్తాయి. ఆగ్నేయాసియా దేశాలతో వారి సంబంధాల గురించి కూడా అవి సమాచారాన్ని అందిస్తాయి.

భారతదేశ అమూల్యమైన వారసత్వాన్ని పరిరక్షించడానికి మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ఈ విషయంలో 'జ్ఞాన భారతం అభియాన్' కింద ఛత్తీస్‌గఢ్‌లోని మల్హార్‌లో ఒక ముఖ్యమైన ఆవిష్కరణ జరిగింది. ఇక్కడ మూడు అరుదైన రాగి ఫలకాలు లభించాయి. ఇవి పాండువంశానికి చెందిన మహర్షి బాలార్జునుని పాలనా కాలానికి సంబంధించినవని భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ శాసనాలు ఆరవ-ఏడవ శతాబ్దానికి చెందినవి. అంటే పద్నాలుగు వందల, పదిహేను వందల సంవత్సరాల పూర్వం నాటివన్నమాట. ఈ రాగి ఫలకాలు ప్రాచీన బ్రాహ్మీ లిపి, పాలి భాషలో లిఖితమై ఉన్నాయి. అవి ఆనాటి పరిపాలన, మతం, సంస్కృతి గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తాయి.

మన భారతీయులకు ఖగోళశాస్త్రంపై ఎల్లప్పుడూ ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది. మన దేశంలో శతాబ్దాల నాటి అబ్జర్వేటరీలు ఇప్పటికీ ఉన్నాయి. ఇక్కడ అద్భుతమైన గణిత ఆవిష్కరణలు జరిగాయి. నావిగేషన్ కానివ్వండి. పంచాంగం కానివ్వండి. లేదా మన పండుగలు ఏవైనా సరే... వాటన్నింటికీ ఆకాశం, నక్షత్రాలతో సంబంధం ఉంది. ఇక్కడ ప్రతి తరంలోనూ ఖగోళశాస్త్రం కుతూహలాన్ని రేకెత్తించింది. ఇది అన్వేషణకు స్ఫూర్తినిచ్చింది. నేటి యువత కూడా దాని పట్ల గొప్ప ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు. ఈ రోజుల్లో దేశవ్యాప్తంగా ఖగోళశాస్త్ర క్లబ్‌లు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. వాటి కార్యకలాపాలు పెద్ద నగరాల నుండి చిన్న పట్టణాల వరకు, పాఠశాలల నుండి పార్కుల వరకు కనిపిస్తాయి. నాకు బెంగళూరు ఆస్ట్రోనామికల్ సొసైటీ గురించి తెలిసింది. ఇక్కడ పరిశీలనా సమావేశాలు నిర్వహిస్తారు. ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో ఖగోళశాస్త్రాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఒక కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. 'ఖగోళ్ మండల్' అనే బృందం చాలా వినూత్నమైన 30 గంటల కోర్సును ప్రారంభించింది. రాత్రిపూట నక్షత్రాలను చూడటం ఒక అద్భుతమైన అనుభవం. ఆస్ట్రో కేరళ అనే సంస్థ రాత్రి పరిశీలన శిబిరాలు, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది. ఇక్కడ యువత టెలిస్కోపులను తయారు చేయడం, నక్షత్ర పటాలను ఉపయోగించడం నేర్చుకుంటారు. రాజ్‌కోట్‌లోని బిగ్ బ్యాంగ్ ఆస్ట్రానమీ క్లబ్, గిర్ అడవుల నుండి రాన్ ఆఫ్ కచ్ వరకు అనేక

ఖగోళ శాస్త్ర కార్యక్రమాలను నిర్వహించింది. 'జ్యోతిర్విద్యా పరిసంస్థ' అత్యంత పురాతన ఖగోళ శాస్త్ర సంస్థలలో ఒకటి. ఇది పరిశీలన సౌకర్యాలతో పాటు పుస్తకాలు, గ్రంథాలయం, టెలిస్కోప్ గ్రంథాలయాన్ని కూడా అందిస్తుంది. నేను ఐఎస్ఏఏసి (ఐజాక్–ISAAC) గురించి కూడా ప్రస్తావించాలనుకుంటున్నాను. ఇది విద్యార్థులు నిర్వహించే ఒక దేశవ్యాప్త నెట్‌వర్క్. ఇది ఖగోళశాస్త్రం, ఖగోళ భౌతిక శాస్త్ర క్లబ్‌లను అనుసంధానిస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లో ఒక గంగా డాల్ఫిన్ కాలువలో చిక్కుకుపోయింది. 'నమామి గంగే అభియాన్' కింద ప్రవేశపెట్టిన అంబులెన్స్ ఆ డాల్ఫిన్‌కు ఆశ కల్పించింది. అప్పుడు దాన్ని జాగ్రత్తగా రక్షించారు. దానికి పరీక్షలు చేసి, చికిత్స అందించి, ఆ తర్వాత సురక్షితంగా రాప్తి నదిలోకి విడిచిపెట్టారు. ఒక విధంగా ఒక ప్రాణం తన గూటికి తిరిగి వచ్చింది. ఈ డాల్ఫిన్ రెస్క్యూ అంబులెన్స్ చాలా ప్రత్యేకమైనది. దీన్ని ఒక మొబైల్ ఆసుపత్రిలా రూపొందించారు. ఇందులో డాల్ఫిన్‌ను సురక్షితంగా ఉంచడానికి ఏర్పాట్లు ఉన్నాయి. ఆక్సిజన్, ప్రత్యేక స్ట్రెచర్లు, రెస్క్యూ పరికరాలు ఉన్నాయి. అంటే ఒకవేళ డాల్ఫిన్‌కు గాయమైనా, కాలువలో చిక్కుకుపోయినా, లేదా నది నుండి వేరుపడినా దానికి తక్షణమే సహాయం అందించవచ్చు. మనం గంగా డాల్ఫిన్‌ను కాపాడినప్పుడు కేవలం ఒక జాతిని మాత్రమే కాపాడటం లేదు. మనం గంగానది జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నాం. మనం నది సంపూర్ణ జీవ వ్యవస్థను కాపాడి, మన భవిష్యత్ తరాల కోసం ఒక అమూల్యమైన సహజ వారసత్వాన్ని పరిరక్షిస్తున్నాం.

ఉత్తరప్రదేశ్‌లోని బస్తీ జిల్లాకు చెందిన ఆకాష్ గుప్తా తన గ్రామంలోని మనోరమ నదిని చూసి తీవ్రంగా బాధపడేవారు. ఎందుకంటే తన బాల్యంలో పరిశుభ్రంగా, జీవకళతో నిండిన ఆ నదిలో కాలక్రమేణా ప్లాస్టిక్ పేరుకుపోవడం మొదలైంది. ఆ మురికి పెరుగుతూనే ఉంది. "ఫిర్యాదులు వద్దు, ఇదొక ఆరంభం మాత్రమే" అనేది ఆయన మంత్రంగా మారింది. ఆయన తన స్నేహితులను సమీకరించారు. వారి దగ్గర కేవలం ఒక వల, ఒక పార, ఒక బుట్ట మాత్రమే ఉండేవి. అన్నిటికంటే మిన్నగా ఏదైనా మార్పు తీసుకురావాలనే దృఢ సంకల్పమనే గొప్ప బలం ఉండేది. ఈ యువకులు నదిలోకి దిగి, నీటి నుండి ఎండిపోయిన గడ్డిని, ప్లాస్టిక్‌ను, చెత్తను బయటకు తీసేవారు. కొన్నిసార్లు వారు ఒక్క రోజులోనే నది నుండి 50-60 కిలోగ్రాముల చెత్తను తొలగించేవారు. క్రమంగా మనోరమ నదిలోని ఆ భాగం మళ్ళీ శుభ్రంగా కనిపించడం ప్రారంభించింది. చుట్టుపక్కల ప్రజలు కూడా ఈ పనిని గమనించారు. ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన పెరిగింది. బాలకృష్ణ గోవాకు చెందిన ఒక రిటైర్డ్ ఉపాధ్యాయుడు. రిటైర్ అయినా సమాజం కోసం పని చేయాలనే ఆయన ఉత్సాహం మాత్రం అలాగే ఉంది. మడ్డి–తోలాప్ ప్రాంతంలోని నీటి సమస్య ఆయనను తీవ్రంగా కలవరపరిచింది. ఆయన కూడా ఒక పరిష్కారం కోసం కృషి చేయడం ప్రారంభించారు. పైప్ లైన్లు వేయడంలో బాలకృష్ణ కీలక పాత్ర పోషించారు. దీనివల్ల అనేక ఇళ్లకు నీరు చేరింది. ప్రతిరోజూ నీటి కోసం పోరాడవలసి వస్తున్న కుటుంబాలకు ఇది గొప్ప ఉపశమనాన్ని కలిగించింది.

తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో ఒక ఉపాధ్యాయురాలిని కలిశాను. నేను దాదాపు మూడు దశాబ్దాల కిందట కూడా ఆమెను కలిశాను. ఆమె గిరిజా అమ్మ. ఈ సమావేశంలో ఆమెతో పాటు కొంతమంది యువ విద్యార్థులు కూడా ఉన్నారు. గిరిజా అమ్మ సుమారు 15 పాఠశాలలను నడుపుతున్నారు. వీటిలో చెన్నైలోని జైగోపాల్ గరోడియా హిందూ విద్యాలయం చాలా ప్రముఖమైనది. ఆమె దేశభక్తి భావన ప్రతి భారతీయుడికి ప్రేరణనిస్తుంది. 'మన్ కీ బాత్' స్ఫూర్తితో ఆమె దేశంలోని ఎందరో సైనికులకు విరాళం ఇవ్వడానికి ప్రతిజ్ఞ చేశారు. ఇది చేయడానికి, ఆమె తన పాఠశాలలన్నింటిలోని విద్యార్థులను ప్రేరేపించారు. ధైర్యవంతులైన సైనికుల కోసం ప్రతిరోజూ ఒక రూపాయి విరాళంగా ఇవ్వమని ఆమె పిల్లలను కోరారు. అంటే విద్యార్థుల్లో ప్రతి ఒక్కరి నుండి ఒక సంవత్సరంలో 365 రూపాయలు సేకరించారు. ఈ చిన్న విరాళాలు సుమారు 40 లక్షల రూపాయలకు చేరాయి. గిరిజా అమ్మగారు ఈ మొత్తం సొమ్ముతో నాకు ఒక చెక్కును అందజేశారు. మాతృభూమి పట్ల ఆమెకున్న ప్రగాఢమైన భక్తిని ఆమెతో నా సంభాషణ సమయంలో నేను గ్రహించాను. చెన్నైలోని మొట్టమొదటి హిందూ పాఠశాల గత సంవత్సరమే 50వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. దేశానికి చెందిన విద్య, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందించడంలో ఈ పాఠశాలల సముదాయం పోషిస్తున్న పాత్ర ప్రశంసనీయం.

–జనసందేశ్ ప్రతినిధి


మితిమీరిన స్వేచ్ఛ సమానత్వాన్ని హరిస్తుంది: డా|| అంబేద్కర్




ప్రధాని మోదీ ఆయురారోగ్యాలు కాంక్షిస్తూ ఆలయాల్లో పూజలు చేసిన బిజెపి నేతలు










Declaration No. K1852/SB/81/2005

R.NI.No.52751/91



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన ఎన్నికైన నేతగా రికార్డు సొంతం చేసుకున్న నేపథ్యంలో జూన్ 10న మోదీని అభినందిస్తూ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించిన కేంద్ర మంత్రిమండలి



**Editor & Publisher:** MANTHRI SRINIVASULU on behalf of Bharateeya Janata Party, Dr Shyam Prasad Mukharji Bhavan, Opp: Ex- hibition Grounds, Nampally, Hyderabad-500 001.